# ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





7లో


సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...






గురువారం 10, ఏప్రిల్ 2025 8 పేజీలు




# కోట్లు పోసి కట్టారు...

- కూరగాయలు అమ్మేవారే కరువయ్యారు...?
- మటన్ మార్కెట్‌కి ముక్తి ఎప్పుడో..?
- ఇంటిగ్రెటెడ్ పనులు ఇంకెన్నాళ్ళో..?
- రైతు బజార్లో కనీస సౌకర్యాలు లేక విక్రేతలు విలవిలా

వివరాలు 2 లో..

**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)-** వినియోగదారులకు తక్కువ ధరకు నాణ్యమైన కూరగాయలను అందించడంతో పాటు దళారుల చేత మోసపోకుండా పండించిన కూరగాయలను మద్దతు ధర లభించే విధంగా అమ్ముకోవడం కోసం గడచిన గత ప్రభుత్వాలు రైతు బజార్ లను ఏర్పాటు చేశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో చిన్న కమతాలున్న చిన్న రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు రైతు బజార్లను ఏర్పాటు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడూ 1999 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో మొదటి కూరగాయల మార్కెట్ ప్రారంభమైంది. ఈ మార్కెట్ లో రైతులు తాము పండించిన కూరగాయలను వినియోగదారులకు నేరుగా అమ్మకాలు కొనసాగించారు. అనంతరం 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బజార్లుగా నామకరణం చేసి వీటిని ఏర్పాటు చేసింది. 2014 ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు జరిగాక రాష్ట్రంలో అనేక రకాల మార్పులు, జిల్లాల సంఖ్య కూడా పెరగడం, మండలాలు సంఖ్య పెరగడం వలన అభివృద్ధి కార్యక్రమాలు చెప్పటి జిల్లాలోని ప్రధాన మండలాల్లో రైతు బజార్ లను కోట్ల రూపాయలతో నిర్మాణాలు చెప్పట్టింది కానీ వాటి వలన ప్రజాధనం వృద్ధా అయింది తప్ప ఉపయోగానికి నోచుకోవడం లేదు.




# కుదేలైన రైతు

- గాలి దుమారానికి నేలరాలిన మామిడి
- తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతు
- సుమారు 600 ఎకరాల్లో మామిడి పంట నష్టం
- పరిశీలించిన హార్టికల్చర్ అధికారి జి. నగేష్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** హార్టికల్చర్ అధికారి నగేష్ బుధవారం పెనుబల్లి మండలంలో పర్యటించి మామిడి తోటలను పరిశీలించారు. అకాల వర్షం, ఈదురు గాలులతో అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఖమ్మం హార్టికల్చర్ అధికారి జి. నగేష్ పెనుబల్లి మండలంలో పర్యటించి పంట నష్ట తీవ్రతను పరిశీలించారు. పెనుబల్లి మండలంలో మంగళవారం రాత్రి అకస్మాత్తుగా వాతావరణ మార్పులతో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. లింగగూడెం, ఉప్పల చిలక, వావిళ్ళపాడు గ్రామంలో ఈదురు గాలులు తీవ్రత అధికంగా ఉంది. ఈదురు గాలుల ప్రభావంతో ఈ మూడు గ్రామాల్లో సుమారు 600 ఎకరాల్లో మామిడి పంట నేల రాలి మామిడి రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. నాలుగు ఐదు ఎనిమిది తారీకుల్లో కురిసిన వర్షానికి, గాలి దుమారానికి లంక సాగర్ తమ పరిధిలో మామిడి రైతులు నష్టపోయారు. 2వ పేజీలో...

- సమసమాజ నిర్మాణంకోసం పోరాడిన నేతలే నేటి తరానికి ఆదర్శం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు
- ఘనంగా శేషగిరిరావు విగ్రహ పునప్రతిష్ట, బందెల నర్సయ్య విగ్రహావిష్కరణ
- ఎరుపుమయమైన రుద్రంపూర్ కార్మిక ప్రాంతం






# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్లో పునర్నిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బందెల నర్సయ్య విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. 2వ పేజీలో...

# పివిఎన్ సింగరేణి కోటర్స్‌లో దొంగల హల్చల్...

80 తులాల బంగారం 50 తులాల వెండి, 2లక్షల నగదు చోరీ

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి క్వార్టర్స్ లో మంగళవారం రాత్రి దొంగలు హల్చల్ చేసినారు . చుట్టూ ఉన్న ఫెన్సింగ్ను కత్తిరించి 8 ఇళ్లలోకి చొరబడి సుమారు 80 తులాల బంగారం 50 తులాల వెండి మరియు రెండు లక్షల నగదును చోరీ చేశారు. 2వ పేజీలో...



# కోట్లు పోసి కట్టారు....

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ ఏర్పడి భద్రాద్రిజిల్లా కేంద్రంగా ఏర్పడ్డాక చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి దాదాపు 350 నుంచి 550 మంది రైతులు తమ పండించిన కూరగాయలు ఆకుకూరలను విక్రయించేందుకు కొత్తగూడెం రైతు బజార్ ను నిత్యం ఆశ్రయిస్తున్నారు. అయితే ఈ రైతు బజార్లను మరింత విస్తరించి రైతులు క్రయవిక్రయాలు జరుపుకునేందుకు వీలు ఉండేలా మరింత ఆధునీకరణ పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొత్తగూడెం పట్టణంలోని కూలీ లైన్ ప్రాంతంలో సుమారు 6 నుండి 7 ఎకరాల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమి ఉంది. ఈ ప్రాంతంలో గతంలో ఉన్న రైతు బజార్ స్థానంలో ఇంటిగ్రేటెడ్ కూరగాయలు, మాంసం మార్కెట్ నిర్మాణానికి 2022 మార్చి 3న శంకుస్థాపన జరిగింది. దీని నిర్మాణాన్ని ప్రజారోగ్యం, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం రూ.4.5 కోట్ల రాష్ట్ర గ్రాంట్ల అంచనా వ్యయంతో చేపట్టింది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు మార్గం సుగమం చేయడానికి ప్రస్తుతం ఉన్న రైతు బజార్ ను కూల్చివేసి, కూరగాయల అమ్మకందారులను తాత్కాలిక షెడ్లకు తరలించారు. కోట్ల రూపాయలతో షెడ్ల నిర్మాణం చేసిన వాటిలో కనీస సౌకర్యాలు లేవని, వర్షం పడినప్పుడు నీరు లీక్ అయి కూరగాయలు దెబ్బతింటున్నాయని అమ్మకందారులు ఫిర్యాదు చేస్తున్నారు. అంతే కాకుండా మండలలోని ప్రజానీకానికి రైతుబజార్ కేంద్రంగా మటన్ అమ్మకాలు జరపాలని సమీపంలో రెండు పెద్ద షడ్ లను నామ మాత్రపు నిర్మాణాలు చెపట్టి కనీసం ఏళ్ళు గడుస్తున్నా ఎ అధికారికి పట్టనట్టుగా వ్యవహారించడం హాస్యాస్పదం గా ఉందంటున్నారు రైతులు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టే ముందు, ఆరు నెలల్లోపు కొత్త ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కూరగాయల అమ్మకందారులకు వసతి కల్పిస్తామని గతంలో అధికారులు చెప్పి మూడేళ్లు గడిచాయి, కానీ పనులు నత్తనడకన సాగుతున్నందున సమీప భవిష్యత్తులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తయ్యే సూచనలు కనిపించడంలేదు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు అనేకసార్లు విక్రేతలు విజ్ఞప్తి చేసినా ఫలితం మాత్రం శూన్యం. రైతు బజార్ లో సుమారు 350 నుండి 550 మంది కూరగాయల విక్రేతలు వ్యాపారం చేస్తున్నారు. సగటున రోజుకు 8000 నుండి 10000 మంది కొనుగోలుదారులు మార్కెట్‌కు కూరగాయలను కొనడానికి వస్తుంటారు. సరైన మరుగుదొడ్లు లేవని రోడ్డుకి ఇరువైపులా ఉన్న మున్సిపాలిటీ డ్రైనేజలో వచ్చిన కొనుగోలుదారులు మూత్ర విసర్జన చేస్తున్నారని విక్రతలు వాపోతున్నారు. అంతే కాకా వేసవి కాలం కావడంతో కూరగాయలు వేడి తాపానికి గురై త్వరగా వాడిపోవడం, కొనుగోలుదారులు వాడిపోయిన కూరగాయలను కొనడానికి నిరకరించడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఫలితంగా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందనరు. మూడు సంవత్సరాలనుండి పనుల జాప్యంపై కాంట్రాక్టు ఏజెన్సీకి నోటీసులు జారీ చేసిన ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వారు కోరుతూన్నారు.

### మున్సిపల్ కమిషనర్ సుజాత వివరణ



రైతు బజార్ నిర్మాణనికి సంబంధించి మున్సిపాలిటీ కమీషనర్ సుజాతని సూర్య దినపత్రిక వివరాలు అడుగగా... తనకు ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ కూరగాయలు, మాంసం మార్కెట్ నిర్మాణానికి సంబందించిన వ్యయాలపై ఎలాంటి సమాచారం లేదని, వాటికి సంబందించి నిర్మాణం పూర్తి వివరాలు వెల్లడించలేకపోయారు. పూర్తి వివరాలు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది వద్ద నుండి తీసుకొని తెలుపుతామని పేర్కొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**



తొలుత నేతల చిత్రపఠాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులిర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు నాటి బ్రిటీష్ తెల్లదొరల కార్మికుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గుగనుల్లో మహిళలు, పిల్లలతో పనిచేయించే విధాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఈ ప్రాంతంలో బ్రిటీష్ దోరల నిరంకుషపాలనకు, రజాకార్ల దొపిడి వ్యవస్థ నిర్మూళనకోసం పోరాడిన ధీశాలి శేషగిరిరావు అని, అజ్ఞాత దళానికి నాయకత్వం వహించి పోరాడన్నారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమల్లో ఎనిమిది గంటల పనివిధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజలకోసం పోరాడిన శేషగిరావుతోపాటు ఆయనతో సహచరులు రంగయ్య, పాపయ్యలు అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య సీపీఐ, ఏఐటీయూసీలో రాష్ట్ర స్థాయికి ఎదిగారని, కొత్తగూడెం ప్రాంతాల్లో పార్టీ, యూనియన్ విస్తరణకు ఎనలేని కృషిచేశారన్నారు. గని కార్మిక ఉద్యమాలకు, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో విజయాలు సాధించారన్నారు. సి హెచ్ పి ఎస్ జిల్లా నేతగా, రాష్ట్ర నాయకుడిగా దళిత వర్గ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎలాంటి నేతను కొత్తగూడెం ప్రాంతం కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలన్నారు. వాసిరెడ్డి మురళి, గనిగళ్ళ వీరస్వామి, తోట రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వర్లు, డీ వెంకన్న, సరెడ్డి పుల్లా రెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, జిల్లా సమితి సభ్యులు ధమాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, రమణ మూర్తి, భూక్యా శ్రీను, భూక్యా దస్రు, పోలుమూరిశ్రీనివాస్, లక్ష్మిపత్తి, జక్కుల రాములు, కుమారి హనుమత్ రావు, బరిగల సంపూర్ణ, ఫహీమ్, రత్న కుమారి, మునిగడపు వెంకటేశ్వర్లు, రామచందర్, వెంకటరమణ, మద్దెల శివకుమార్, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, బందెల నరసయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వర్రావు చిరస్మరణీయుడు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**

**ఘనంగా సీఆర్ 31వ వర్ధంతి**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** దేశంలో భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు చంద్ర రాజేశ్వర్రావు 31వ వర్ధంతిని బుధవారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా దస్రు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమార్, ఎస్ కె ఫహీమ్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, జహీర్, వుల్లోజు వెంకట్, లక్ష్మి, గుత్తుల శ్రీనివాస్, పల్నాటి వీణ రాణి, షమీమ్, మద్రి కృష్ణ, రసూల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

# కుదేలైన రైతు

**మొదటి పేజీ తరువాయి**







అమర్నాథ్ అనే రైతు మామిడి వంట నేల రాలిపోయి తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. మంగళవారం రాత్రి వచ్చిన గాలి బీభత్సానికి లింగగూడెం గ్రామానికి చెందిన ధార అప్పారావు 25 ఎకరాలు మామిడి, 10 ఎకరాలు వరి, మోరంపూడి రామకృష్ణ 5 ఎకరాలు మామిడి రెండు ఎకరాలు వరి, ఏటుకూరి సత్యనారాయణ 10 ఎకరాలు మామిడి ఆరు ఎకరాల్లో వరి అదేవిధంగా ఏటుకూరి కృష్ణారావు, వెంకటేశ్వరరావు, ఇత రైతులకు చెందిన పంటలు గాలి బీభత్సంతో తీవ్ర నష్టం చేకూరింది. మామిడి పంట చేతికందే దశలో ఈదురు గాలులకు సుమారు 40 శాతం పైగా మామిడి పంటకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంట సాగు చేసామని కనీసం పెట్టుబడి సొమ్ము వచ్చే పరిస్థితి లేదని రైతుల వాపోయారు. అదేవిధంగా కోతకు వచ్చిన వరి పంట, మొక్కజొన్న పంటలు నేలరాలాయి. ప్రతి సంవత్సరం పంట చేతికందే సమయానికి అకాల వర్షాలతో, ఈదురు గాలులతో నష్టపోతున్నామని పండించిన పంట ఇంటికి చేరేవరకు నమ్మకం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్ట తీవ్రతను అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు. హార్టికల్చర్ అధికారి జి. నగేష్ ఖమ్మం వారు బుధవారం లింగగూడెం, ఉప్పల చిలక, వావిళ్ళపాడు, తాళ్లపెంట, కరాలపాడు గ్రామాల్లోని సుమారు 600 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేశారు. దెబ్బతిన్న మామిడి వంటను పరిశీలించారు. నష్ట తీవ్రతను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు తెలిపారు.

# పివిఎన్ సింగరేణి కోటర్స్‌లో దొంగల హల్చల్

**మొదటి పేజీ తరువాయి**

సీసీ కెమెరాలు చెక్ చేయగా ఈ దొంగలు మంకీ క్యాపులు ధరించిన ముగ్గురు వ్యక్తులు గలరు. వీరు ఒకరి తర్వాత ఒకరు తాళాలు పగులకొట్టి ఇళ్లలోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే సత్తుపల్లి ఏసిపి , ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది కాలనీ దోపిడీ జరిగిన ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించి వేలిముద్ర సంబంధించిన క్లూస్ టీం ద్వారా వచ్చి తనిఖీలు నిర్వహిస్తున్నారు .దొంగతనాలకు సంబంధించిన సీసీ ఫొటోస్ మరియు వీడియోస్ సేకరించి పోలీసు బృందాలు దొంగల కోసం గాలింపు చర్యలు మొదలుపెట్టారు.

# ముఖ్యమంత్రి సహాయానిది కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** - హైదరాబాద్ తెలంగాణ సెక్రెటరీయట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయనిధి విభాగాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం సందర్శించారు. నియోజకవర్గంలోని మండలాల బాధితులు పలు అనారోగ్య ఇబ్బందులతో సీఎం సహాయ నిధి కోసం చేసుకున్న దరఖాస్తులను సీఎం సహాయనిధి కార్యనిర్వాహణ బాధ్యులకు అందజేశారు. ఈ క్రమంలోనే త్వరగతిన మంజూరు చేయాలని సంబంధిత బాధ్యులను ఆయన కోరారు.

# బైకును ఢీ కొట్టిన కారు

**ఇద్దరికీ స్వల్ప గాయాలు,**

**అదుపు తప్పి ప్రహరీ గోడను ఢీ కొట్టిన కారు**





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండలపరిధిలోని కొమ్ముగూడెం గ్రామం వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఖమ్మం వైపు నుండి కొత్తగూడెం వస్తున్న కారు ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కరివారిగూడెం గ్రామానికి చెందిన భార్యాభర్తలు గుగులోత్ కోటియా,లక్ష్మి దంపతులకు గాయాలయ్యాయి. గాయల పాలైన దంపతులను స్థానికులు అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వారి పరిస్థితి నిలకడగా ఉంది.ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న అనంతరం కారు అదుపుతప్పి కొమ్ముగూడెం గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రహరీని ఢీ కొట్టింది.దీంతో ఆలయ ప్రహరీ గోడ పూర్తిగా ధ్వంసం అయింది.ప్రమాదం జరిగిన ప్రదేశానికి జూలూరుపాడు ఏఎస్ఐ మల్లయ్య తమ సిబ్బందితో చేరుకుని ట్రాఫిక్ ను నియంత్రించారు.

## ఘనంగా రేగా కాంతారావు జన్మదిన వేడుకలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజు వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇల్లందు పట్టణ మండల పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రేగా కాంతారావుకు శుభాకాంక్షలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివెరి సత్యనారాయణ, టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు,ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావసింగ్ నాయక్,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి లక్ష్మి, ఇల్లందు పట్టణ కమిటీ మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాత్తాల హరి కృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడుగంచి వీరస్వామి, చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి,తోటకూర శ్రీకాంత్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఘాజి, గడ్డి శ్రీను, కొండ్రు రవికాంత్, వార రమేష్, మూలుగుండు ఉపేందర్,రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, ఎస్కే ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రులకు అనుమతి తప్పనిసరి

### అర్హత లేని వారు చికిత్స నిర్వహిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్




**కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** ఆసుపత్రులకు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఐడిఓసి పాల్వొంచలో డిఆర్ఏ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో బాగంగా జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు వారి సమస్యలు పనితీరు గురించి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులలో దరల పట్టిక ప్రదర్శన చేయాలనీ ల్యాబ్ పరిక్షలకు డిఆర్ఎ నిర్ణయించిన సరసమైన దరలు తీసుకోవాలని కోరారు. హాస్పిటల్ ముందు బాగంలో అంబులెన్సు తిరగడానికి స్థలము, పార్కింగ్ స్థలము ఉండాలని కోరారు. అనుమతి లేని ఆసుపత్రులు అర్హత లేని వాళ్ళు చికిత్స నిర్వహిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోనబడతాయి అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి ఎల్. భాస్కర్, అడిషనల్ కలెక్టర్, విద్య చందన, ఆర్.సతీష్ కుమార్ (డి.ఎస్.పి), సి హెచ్. కృష్ణ ప్రసాద్ ఐఎంఎ ప్రెసిడెంట్ మధువరన్ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ ఏ.ఓ, ఫైజ్ మొహిఉద్దిన్, ఉమా మహేశ్వరీ జూనియర్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మార్తి సాయి మోహన్‌ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే రేగా



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్(జనరల్ మెడిసిన్) ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి , శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ వైద్యులు గా నియమితులైన డాక్టర్ మార్తి సాయి మోహన్ యాదవ్ పేద ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్ నూకారపు రమేష్ ముత్యం బాబు వట్టం రాంబాబు అడప అప్పారావు యాదగిరి గౌడ్ ఆవుల నర్సింహారావు ముద్దంగుల కృష్ణ అక్కి నరసింహారావు జావీద్ పాషా పాకాల రమాదేవి మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మరో మెట్టు దిగిన మావోయిస్టులు


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
उत्तर-पश्चिम सब जोनल ब्यूरो

- మరో లేఖ విడుదల చేసిన మావోయిస్టులు
- శాంతి చర్చలను ముందుకు తీసుకెళ్లాలంటూ అభ్యర్థన
- ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను గురించి ఆలోచించాలి
- ప్రజా సంఘాలు చొరవ తీసుకోవాలి
- ప్రజా క్షేమం కోసమే ప్రాజెక్టులను వ్యతిరేకించాం....
- చర్చలకు అనుకూల వాతావరణ కల్పించాలి

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్) :** మావోయిస్టులు మరో మెట్టు దిగారు. ప్రభుత్వం చర్చలు జరపాలని కొద్దిరోజుల క్రితం లేఖ రాసిన మావోయిస్టు పార్టీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోవడంతో నార్త్ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో రూపేష్ పేరిట మరొక లేఖ విడుదల చేసింది. మీడియాలో వస్తున్న వార్తలను వెంటనే చూసేందుకు, చూసిన వెంటనే స్పందించేందుకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా మావోయిస్టు పార్టీ అత్యున్నత కమిటీలు తక్షణమే స్పందించాలని పరిస్థితి కొనసాగుతుందని, కేంద్ర కమిటీ ఇచ్చేసిన చర్చల ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం గా ప్రస్తుతం విడుదల చేసిన లేఖను చూడాలని కోరారు. బస్తర్ లో జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపివేసి చర్చలు జరపడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ డిమాండ్ను చతిస్గడ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ తిరస్కరించారని అయితే అనుకూల వాతావరణం లేకపోతే చర్చలు కుదరవని, ప్రభుత్వం మాత్రం గతంలో అవలంబించిన పద్ధతినే కొనసాగించాలను కుంటుందని దీనిని వ్యతిరేకించాలని కోరారు. మావోయిస్టుల సమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం సరెండర్ విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. శాంతి చర్చలకు అనుకూల వాతావరణాన్ని సృష్టించాలంటే ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ లేవైనత్తిన అంశాలు చర్చల ఏజెండాలో నిర్ణయించబడతాయని తెలిపారు. ఈ లేఖలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల గురించి కూడా చర్చించారు. ఆ ప్రాంతాల్లోని ప్రజలు భయానక వాతావరణంలో జీవిస్తున్నారని, జరుగుతున్న మారణకాండ వల్ల వారి జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ఈ వాతావరణానికి దూరంగా ఉండేందుకు యువత వలస బాట పట్టాల్సి వస్తుందని వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

### పారిపోయాం అనడం సరికాదు

బస్తర్ నుండి మావోయిస్టు పార్టీ నాయకత్వం ఇతర రాష్ట్రాలకు పారిపోయిందన్నడం సరికాదని తమ తమ బాధ్యతల మేరకు వచ్చి వెళ్ళడం ఉద్యమ అవసరాల మేరకు బదిలీలు జరగటం సర్వసాధారణ ప్రక్రియ అని లేఖ ద్వారా తెలిపారు. కీలక నేతలు ఇతర రాష్ట్రాలకు పారిపోయారనే ప్రచారం కేవలం మానసిక యుద్ధంలో భాగమేనని వారి ప్రచారమే నిజమైతే ఎస్ జెడ్ సి సభ్యురాలు కామ్రేడ్ రేణుక అనారోగ్యంతో బాధపడుతున్న స్థితిలో కూడా తన బాధ్యతలను వదిలి పెట్టకుండా అక్కడే ఉండి ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిందని లేఖలో పేర్కొన్నారు. ఆపరేషన్ కగారి పేరిట జరుగుతున్న మారణ కాండను సమర్థించుకోవడానికి మావోయిస్టులను అభివృద్ధి నిరోధకులుగా చిత్రీకరిస్తున్నారని, ఆసుపత్రులు, అంగన్వాడీలు, రేషన్ దుకాణాలు, తాగునీరు, విద్యుత్ వంటి వాటిని తామెప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నించామన్నారు. గతంలో చేసిన ఒకటి రెండు తప్పులకు క్షమాపణలు కూడా చెప్పామన్నారు. అడవుల నుండి ఆదివాసీలను తరిమివేసి పర్యావరణానికి హాని కలిగించే విధంగా నిర్మించదలచిన ప్రాజెక్టులను వ్యతిరేకించామని తెలిపారు.

### రెచ్చగొట్టే ప్రచారాలకు బలి కావద్దు

శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించే దిశగా కార్యకలాపాలు సాగించాలని పార్టీ కమిటీలు కమాండోలు, కమాండర్లను లేఖ ద్వారా అభ్యర్థించారు. అయితే మీడియాలో వచ్చే రెచ్చగొట్టే ప్రచారానికి, పోలీసు అధికారులు ఇచ్చే ప్రకటనలకు బలి కావద్దని పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. పోలీసులు మావోయిస్టు పార్టీకి శత్రువులు కారని, ఇదే విషయాన్ని గతంలో పలుమార్లు కరపత్రాలు పోస్టర్ల ద్వారా తెలియజేశామని అన్నారు. శాంతి చర్చలకు తమకు సహకరించాలని పోలీసు సిబ్బందికి కూడా ఈ లేఖలో మావోయిస్టు రూపేష్ తన విజ్ఞాపనను తెలియజేశారు. జరుగుతున్న పరిణామాల దృష్ట్యా మావోయిస్టులు తమ బెట్టు సడలిస్తున్నారనే చెప్పవచ్చు. గతంలో జరిగిన శాంతి చర్చల సమయంలో ప్రభుత్వం మావోయిస్టుల డిమాండ్లను అంగీకరించింది. ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి చర్చలు జరిపేందుకు మావోయిస్టులే అభ్యర్థించడంతో ప్రభుత్వాలు వారి డిమాండ్లపై ఆలోచన చేస్తున్న పరిస్థితి కనపడుతుంది. ఏదేమైనా ప్రస్తుతం బస్తర్ లో జరుగుతున్న మారణకాండ ఆపే దిశగా శాంతి చర్చలు జరగవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మేధావి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఇల్లందు ఏరియా బిసి, ఓబిసి అసోసియేషన్ నూతన బ్రాంచ్ కమిటీని ఎన్నిక



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** బిసి, ఓబిసి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా నూతన బ్రాంచ్ కమిటీని, సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎన్నుకోన్నారు. ఏరియా ఉపాధ్యక్షుడిగా పి. పూర్ణచందర్, (ఎస్ఓయం జెకె 5 ఓసి )కార్యదర్శిగా బి.కె. సాంబయ్య, (సీనియర్ సెక్ గార్డ్)ఏరియా కార్యదర్శిగా పి.పవన్ కుమార్, డిప్యూటీ ఎస్ఇఏ డబ్ల్యు ఎస్,అదనపు ఏరియా కార్యదర్శిగా ఎ జి శివప్రసాద్ ఎం జి ఆర్ జె కె ఫైవ్ ఓ సి,అసిస్టెంట్ సెక్రటరీగా ఎండి అన్వర్, సీనియర్ సెక్ గార్డ్,జిఎం ఆఫీస్ బ్రాంచ్ సెక్రటరీగా గుగ్గిల్ల యాదగిరి, సీనియర్ అసిస్టెంట్,జాయింట్ సెక్రటరీగా లీలా కృష్ణ సుర్మాజ్ జెకె ఫై ఓ సి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిహెచ్. రామలింగేశ్వర్ రావు ఎలెక్ ఏ డబ్ల్యూ ఎస్,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీ. మాధవరావు ఏపీ ఆపరేటర్ జెకె 5 ఓసి,ట్రెజరర్ గా సదానాల శ్రీనివాస్, సీనియర్ సెక్ గార్డ్,అసిస్టెంట్ బ్రదర్ సెక్రటరీగా కే.సత్యనారాయణ, హెచ్ఓయం కే ఓ సి జాయింట్ సెక్రటరీగా కే. నరేష్, వార్డ్ అసిస్టెంట్/ఏరియా హాస్పిటల్,అసిస్టెంట్ బ్రదర్ సెక్రటరీగా జి.ఆనంద్,ఇవి ఆపరేటర్ జెకె ఫైవ్ ఓ సి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీ. సత్యనారాయణ, ఇది ఆపరేటర్ జెకె ఫై ఓ సి,ఉమెన్స్ కోఆర్డినేటర్ గా ఈ.మౌనిక జూనియర్ అసిస్టెంట్,జిఎం ఆఫీస్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా జక్కుల శ్రీనివాస్, ఎలెక్, ఎడబ్ల్యుఎస్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాయిని సైధుల, సీనియర్ సెక్ గార్డ్,ఎగ్జి కామ్ సభ్యులు గా బయ్యు వరప్రసాద్, హెడ్ చైన్ మ్యాన్/కెఓసి, గున్నాల విజయ్, జనరల్ మాజ్, జిఎం ఆఫీస్ సి. వేణు, జనరల్ మాజ్, జిఎం ఆఫీస్,ఎన్. రాజశేఖర్, శాంప్లింగ్ మజ్దూర్ లను ఎనుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీకి ప్రెసిడెంట్ నాగేశ్వరరావు జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్ వారికి ధన్యవాదాలు తెలిపారు.



## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలనిసిపిఐ జిల్లా నాయకులు గుగు లోత్. రామ్ చందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారం చేపట్టిన నుండి,ధరలు అమాంతం పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి, దేశ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. మహిళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నారన్నారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# కొత్తగూడెం రైల్వేస్టేషన్ పునరుద్ధరణ

- రూ 25.41 కోట్ల వ్యయంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అభివృద్ధి
- శరవేగంగా కొనసాగుతున్న పనులు






**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధి చేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ గురించి సంక్షిప్త సమాచారం : భారతదేశం వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసే లక్ష్యంతో అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద పునరాభివృద్ధి చేయబడుతున్న తెలంగాణ రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లలో భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ఒకటి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఈ రైల్వే స్టేషన్, భారతీయ రైల్వేల ప్రారంభ రోజుల నాటి గొప్ప చరిత్రను కలిగి ఉంది. ప్రారంభంలో, ఈ స్టేషన్ సమీపంలోని గనుల నుండి నిజాం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి నిర్మించబడింది. కాలక్రమేణా, ఇది హైదరాబాద్, విజయవాడ, వరంగల్ ఇతర ప్రధాన నగరాలను కలుపుతూ కీలకమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ స్టేషన్ ప్రముఖంగా భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ రామచంద్ర స్వామి ఆలయానికి ప్రవేశ ద్వారంగా ఉంటూ ప్రతి సంవత్సరం లక్షలాది మంది యాత్రికులను పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఈ స్టేషన్ భద్రాచలం ఆలయ పట్టణానికి సమీపంలో ఉండటం వలన భక్తులు, ప్రయాణికులకు ఇది ఎంతో అనువుగా ఉంది. ఇటీవలి సంవత్సరాలలో, ఈ స్టేషన్ గణనీయంగా అభివృద్ధి చెందింది. ఈ అభివృద్ధిలో భాగంగా విద్యుదీకరణ భద్రాచలం రోడ్ - సత్తుపల్లి మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఉన్నాయి. ఈ కొత్త రైల్వే లైన్ ను దక్షిణ మధ్య రైల్వే, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. తద్వారా బొగ్గ రవాణాను సులభతరం చేయడం ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం సుమారు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో వెయిటింగ్ రూములు, ఎస్కలేటర్, లిఫ్ట్ మెరుగైన ప్రయాణీకుల సౌకర్యాలతో సహా ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చేయబడుతూ ఒక ముఖ్యమైన రైల్వే స్టేషన్‌గా నిలువనుంది. నాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి-4)గా వర్గీకరించబడిన భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. డోర్నకల్-మణుగూరు సెక్షన్‌లో నున్న ఈ స్టేషన్ రూ 7.61 కోట్ల వార్షిక ఆదాయంతో సగటున రోజుకు 8020 మంది ప్రయాణీకుల రాకపోకలతో ప్రయాణీకులకు సేవలను అందిస్తుంది. భద్రాచలం రోడ్ స్టేషన్‌లో 3 జతల రైళ్లు బయలుదేరుతాయి, ముగిస్తాయి 2 రైళ్లు ఆగుతాయి.

### అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన పనులు :

స్టేషన్ భవనం ముఖద్వారం అభివృద్ధి. ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారం ఏర్పాటు. ప్రయాణీకుల సౌకర్యార్థం 12 మీటర్ల వెడల్పు గల పాదాచారుల వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణంతో పాటు 01 లిఫ్టు, 01 ఎస్కలేటర్ ఏర్పాటు. ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు. ప్లాట్‌ఫారమ్‌పై అదనపు కప్పు ఏర్పాటు. ఇప్పటికే ఉన్న టాయిలెట్లకు మెరుగుదలలు, దివ్యాంగుల సౌకర్యాలతో సహా కొత్త టాయిలెట్ బ్లాకుల నిర్మాణం. వెయిటింగ్ హాల్ అభివృద్ధి. స్టేషన్ వినియోగదారులకు ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని అందించడానికి స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ట్రాఫిక్ సజావుగా సాగడానికి స్టేషన్ ప్రాంగణం మెరుగుదల. స్టేషన్ ప్రాంతాలలో కళలు, సంస్కృతి చిత్రీకరణ. ప్రయాణీకులకు అనుకూలమైన సంకేతాలు, రైలు సూచిక బోర్డులు, కోచ్ సూచిక బోర్డులు మొదలైనవి. ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలో మార్పు చేసిన అధికారులు

### కృతజ్ఞతలు తెలిపిన టియుసిఐ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని వేల లో మార్పు చేసిన అధికారులకు బుధవారం టి యు సి ఐ ట్రేడ్ యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది. సింగరేణిలో సివిక్ సివిల్ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో పని వేళలు మార్పు చేయాలని, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, ఇల్లందు జిఎం కృష్ణయ్యకు విజ్ఞప్తి చేయడంతో, బుధవారం అనగా ఈరోజు నుండి కాంట్రాక్టు కార్మికుల పనివేళలో మార్పు చేశారన్నారు. పనివేళలో మార్పు చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, (టియుసిఐ) ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు,( పిఎస్ సి డబ్ల్యూ యు) ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు సింగరేణి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ కొత్తగూడెం కార్పొరేటర్ అధికారులకు కూడా పనివేళలు మార్చాలని వినతిపత్రం ఇచ్చిందన్నారు. పని వేళలు మార్చడం వలన కాంట్రాక్టు కార్మికులకు కొంత ఉపశమనం కలుగుతుందని తెలిపారు. మిగతా డిపార్ట్మెంట్ కార్మికులకు కూడా ఒక పూట పనులు కేటాయించాలని వారు అధికారులను కోరారు.ం

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సాంస్కృతిక కళాకారులచే కళాజాత



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల వివరాలను తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతిక శారది కళాకారులచే గ్రామాల్లో కళాజాత నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని పోకలగూడెం గ్రామంలో సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత నిర్వహించి గ్రామస్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సమాచార శాఖ అధికారి ఆదేశాల మేరకు గ్రామాల్లో కళాజాత నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. పథకానికి ఆన్ లైన్ ప్రక్రియ ఎలా చేసుకోవాలో గ్రామస్తులకు అర్థమయ్యేలా వివరించారు. అలాగే వేసవిలో ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వం ప్రవేశపడుతున్న ఆరు గ్యారెంటీ పథకాల వివరాలను క్లుప్తంగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారుల టీం లీడర్ కాంపల్లి బాలు, నందు, ముషా, నరేందర్, స్నేహ, కౌసర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అకాల వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది






### చేతికొచ్చిన మామిడి, మొక్కజొన్న, వరి నేలమట్టం

### ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్న రైతులు

### పంటను పరిశీలించిన మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టాన్ని మిగిల్చింది. మంగళవారం రాత్రి ఒక్కసారి వచ్చిన గాలి దుమారానికి భారీ వర్షానికి మామిడి, మిర్చి, వరి, మొక్కజొన్న, రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఓవైపు చీడపీడలను తట్టుకొని లక్షలు వెచించి మందులు పిచికారి చేసి పంటలను కాపాడుకుంటూ వచ్చారు. తీరా పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షం గాలి దుమారం రైతుల పాలిట శాపంగా మారింది. మామిడి తోటలో ఉన్న చెట్లు పడిపోగా, కొన్ని చెట్లకున్న కాయలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. అలాగే కోతకొచ్చిన వరి పొలాలు, మెక్కజొన్న పంటలు పూర్తిగా వాలిపోయాయి, రైతులు పొలాల్లో ఆరబోసుకున్న మిర్చి గాలి దుమారానికి మిర్చి పై కప్పిన పట్టాలు ఎగిరిపోయి మిర్చి పూర్తిగా తడిసింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సందర్భంగా రైతు నరుకుల్ల వాసు మాట్లాడుతూ... ఎన్నో లక్షలు వెచ్చించి పంటలపై పెట్టుబడులు పెట్టామని తీర పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి తమను నిండా ముంచిందన్నారు. అప్పులు తెచ్చి మరి పురుగుమందులు పిచికారి చేశామని. ఇప్పుడు వారికి కట్టడానికి కూడా తమ వద్ద పంటలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను ఆదుకొని విపత్తు సాయం అందించాలని వేడుకుంటున్నారు.

### రాలిపోయిన పంటలను పరిశీలించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి

అకాల వర్షంతో నష్టపోయిన పంటలను జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అంకిరెడ్డి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అకాల వర్షం వల్ల మండలంలో మిర్చి, వరి, మామిడి, మొక్కజొన్న, పంటలు 75 శాంతం నష్టం వాటిల్లిందన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తామన్నారు. అకాల వర్షం గాలి దుమారానికి జరిగిన పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అగ్రికల్చర్ ఆర్టికల్చర్ అధికారులు తెలిపారు. బుధవారం అకాల వర్షం వల్ల నష్టపోయిన పంట పొలాలను అగ్రికల్చర్, ఆర్టికల్చర్ (ఉద్యానవన శాఖ) అధికారులు సంయుక్తంగా పర్యటించి పంట నష్టాన్ని పరిశీలించారు. జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎఇఓ శ్రీనివాసరావు, ఆర్టికల్చర్ (ఉద్యానవన శాఖ) హెచ్ఓ స్రవంతి, శ్రీనివాస్ రెడ్డి, రైతులు చలపతిరావు, నన్నక సంపత్, అజీజ్, చారి, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ బ్యాట్‌లు వితరణ



**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని కొప్పురాయి పంచాయతీలోని లక్ష్మీపురం గ్రామంలోని యువకులకు క్రికెట్ బ్యాట్ లను గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి హాథిరామ్ నాయక్, జి పి ఎస్ ఒడ్డు గూడెం హెచ్ ఎం గోగెల నాగేశ్వరరావు వితరణగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు, యువకులు ఎండా కాలంలో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా ఆన్లైన్ గేమ్స్ కు బానిస కాకుండా సమాజంలో మంచి మార్గంలో నడవాలని డ్రగ్స్‌కు బానిస కాకుండా శారీరక శ్రమ మానసిక ఆరోగ్యం కోసం ఆటలు ఆడాలని, ఆటలతో మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉండాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాట్ వితరణ చేసిన ఉపాధ్యాయులు బి. తులసి రామ్, యువకులు చీమల సురేందర్, కుంజా పవన్ , కుంజ రాజు, కుంజ ప్రవీణ్, కుంజ రాజశేఖర్, మహేష్, సిద్ధు, వెంకట్, రవి తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం అప్రమత్తంగా ఉంటున్నాం

## –ప్రజా శ్రేయస్సు మాకు ముఖ్యం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం సర్కిల్, ఖమ్మంలో రూరల్ డివిజన్, ఏదిలాపురం సబ్ డివిజన్ పరిధిలోని ఓ & ఎం సిబ్బంది, ఏఈలు, సబ్ ఇంజనీర్స్ కలిపి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఆన్లైన్ మొబైల్ యాప్ ద్వారా లైన్ క్లియరెన్స్ తీసుకునే విధానం మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఇట్టి సదస్సును షేక్.రజియా బేగం ae టెక్నికల్ మరియు కె నాగేశ్వరరావు మాస్టర్ ట్రైనర్ సిబ్బంది అందరికీ అవగాహన కల్పిస్తూ వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.ఈ సదస్సుకు సిహెచ్ నాగేశ్వరావు గారు డి ఈ ఖమ్మ రూరల్, బి.రామకృష్ణ గారు ఏ డి ఈ ఏదులాపురం మరియు ఏఈలు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇట్టి సదస్సు లో మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో లైన్ క్లియరెన్స్ తీసుకునే విధానాన్ని సిబ్బంది






అం దరికీ తెలియజేశారు. ఈ ఆన్లైన్లో ఎల్సి తీసుకోవడం వలన యాక్సి డెంట్లు జరగకు ండా ఉండేందుకు తోడ్పడుతు oదని డి ఈ గారు వివరి ంచారు.ఈ కార్య్ర కమంలో ఖమ్మం రూరల్ డి ఇ శ్రీ నాగేశ్వరావు గారు ఏడిఈ రామకృష్ణ గారు ఏ ఈ ప్రభాకర్ రావు మరియు రామారావు, విన్నెల మరియు భాస్కర్ గార్లు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# బోనకల్‌లో 'మా ఇంటి మణిదీపం'

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**





మండల అధికారులు బుధవారం మా ఇంటి మన దీపం పేరుతో బోనకల్ గ్రామంలో ప్రత్యేక కార్య క్రమం నిర్వహించారు. గ్రామంలోని భూక్య శిరీష, బాలకృష్ణ దంపతులకు ఇటీవల ఆడపిల్లకు జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన తహశీల్దార్ అనిశెట్టి పున్నంచందర్, ఎంపీడీఓ ఆర్ రమాదేవి, మండల వైద్యురాలు డా. వేముల స్రవంతి, ఎంఈఓ దామాల పుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత ఆడపిల్ల పుట్టుక పేరుతో వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, కుటుంబ సభ్యులు ఇంటిని అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం... ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం శిరీష, బాలకృష్ణ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. పూలు పండ్లు ఇచ్చి చిన్నారి జస్మిత శ్రీ కి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని శిరీష దంపతులకు అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ మైథిలి, హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత, బోనకల్ పంచాయతీ సెక్రెటరీ కోలా రాజేశ్వరి, అంగన్వాడీ టీచర్లు మిరియాల రమాదేవి, గుత్తా నాగమణి, కాసాని శిరీష, అన్నెపోగు రత్నకుమారి, ఆశా కార్యకర్త మరీదు లీలా కుమారి, గ్రామ మహిళలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి

**– ఎమ్మెల్యే రాగమయి**

**– అభివృద్ధి, వసతుల కల్పనలకు సొసైటీ సమావేశం**

**– పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**






పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడంలో తాము చిత్తశుద్ధితో పని చేస్తున్నామని పెనుబల్లి మండల ప్రజలు, పెద్దలు సహాయ సహకారాలు అందించాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ప్రధాన వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి, సమస్యలను పెనుబల్లి మండల ఆయా గ్రామాల పెద్దలు, డాక్టర్ కిరణ్ కుమార్ ఆమెకు వివరించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెవిన్యూ, విద్యుత్, ఇతర శాఖల అధికారులతో ఆసుపత్రి అభివృద్ధిపై చర్చించారు. ఆసుపత్రి మౌలిక సదుపాయాలకు, వసతులకు సహకరించాలని కోరారు. నూతన ఆసుపత్రి ఆవరణంలో పూల మొక్కలతో పచ్చదనం ఏర్పాటుచేసి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు. ఆసుపత్రి చుట్టూ ప్రహరీ నిర్మించి వాటర్ ట్యాంక్ ని సోలార్ లైట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి ద్వారా డెవలపింగ్, ఈజీఎస్ జంగిల్ క్లియరెన్స్ ద్వారా కచ్చా డ్రైనేజీ వ్యవస్థను, విద్యుత్ శాఖ ద్వారా కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఆసుపత్రిలో అదనంగా గైనకాలజిస్ట్, నిరంతర పర్యవేక్షణకు ఘనంగా మరో డాక్టర్ అవసరముందని ఆమె తెలిపారు. అధికారులతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలు డయాలసిస్ సెంటర్ ఏర్పాటుని ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన, అభివృద్ధి, మౌలిక వసతులు గురించి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ కమిటీకి వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, మండల అభి, వృద్ధి అధికారి ఉపేంద్రయ్య, ఏఈ రవితేజ, ఈజీఎస్ అధికారి, పెనుబల్లి మండల నాయకులు పంది వెంకటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, రాజబోయిన కోటేశ్వరావు, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్నస్వామి, మాలోతు రాధాకృష్ణ, బొర్రా కోటేశ్వరావు, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, భూక్యా ప్రసాద్, ఆదినారాయణ, వేముల కృష్ణయ్య, గోదా

# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు

**– పాల్గొన్న ఏం ఎల్ ఏ డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుదవారం సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అర్వపల్లి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక క్యాంప్ ఆఫీస్ ద్వారకాపూరి కాలనీ నుండి సత్తుపల్లి ఏం ఎల్ ఏ నివాసం వద్ద గల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వరకు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఎన్ ఎస్ యు ఐ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి స్వీట్స్ అందించి ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసినరు .ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి మండలం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు దోమ దీపక్, ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కన్నీగంటి లోకేష్, జొన్నలగడ్డ రాజు, జొన్నలగడ్డ వంశీ, తేజా, రాజా, ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**– 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్య మంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను ఖమ్మం ఎంపీ రామస హాయం రఘురాం రెడ్డి నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఎంపీ సిఫారసు మేరకు ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 50 మందికి రూ. 17.23 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం లాంటిదని, అందుకే వేగవంతంగా ప్రభుత్వం చెక్కులు మంజూ రు చేస్తోందని అన్నారు. అర్హులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు స్వామి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, నాయకులు ముస్తఫా, మిక్కిలినేని నరేందర్, మాజీద్, గౌసుద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో పూర్తైన 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి

**–అన్ని వసతులు పూర్తీ అయిన అందుబాటులోకి రాని వంద పడకల ఆసుపత్రి**

**–బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వర్‌రావు**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



మధిరలో నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే ప్రారంభించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం వంద పడకల హాస్పటల్ ఎదుట బీజేపీ పట్టణాధ్యక్షుడు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏలూరి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ%ా% అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వైద్యం కోసం ఖమ్మం వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ ఆస్పత్రి లో అన్ని వసతులు వనరులు అందుబాటులోకి ఉన్నప్పటికీ ప్రజలకు మాత్రం ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా భట్టి విక్రమార్క వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మండల అధ్యక్షులు గుండా శేఖర్ రెడ్డి,పాపట్ల రమేష్,సీనియర్ బీజేపీ నాయకులు గడ్డం శ్రీహరి,జిల్లా నాయకులు అనగాని రామారావు, కోరిపల్లి శ్రీను,బాడిశా అర్జునరావు,గరిడేపల్లి వేణు,దినకర్,గోపి,రమేష్,జిల్లేపల్లి చంటి,దేశినేని పాలెం బ్రాహ్మ%శీ% గారు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రమోషన్లు ఇవ్వాలి

**– టి.ఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు**







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ వసతిగృహ సంక్షేమ అధికారుల (టి హెచ్ డబ్ల్యు ఓ ఎస్) ఫోరం, ఖమ్మం జిల్లా సర్వసభ్య సమావేశం, ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ యూనియన్ ఆఫీస్ నందు సంఘం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు అధ్యక్షతన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా పెండింగ్ ప్రమోషన్లు , గ్రేడ్ వన్ క్యాడర్ స్ట్రెంత్ పెంచుట అనే అంశాలపై చర్చించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రమోషన్లు విషయంలో ఎవరికీ ఇబ్బంది కానీ రీతిలో అందరికీ ఆమోదయోగ్యమైన విధంగా సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తానని, వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలు ఏవి ఉన్న టీఎన్జీవోస్ నాయకత్వం దృష్టికి తీసుకువస్తే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. హాస్టల్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌస్ హష్మీ,మాట్లాడుతూ సబార్డినేట్స్ సర్వీస్ రూల్ 16 హెచ్ ప్రకారం, ప్రమోషన్లు ఇవ్వాలని, ఏవైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన వసతి గృహ సంక్షేమ అధికారులు అందరూ ప్రమోషన్ల విషయంలో వారి వారి అభిప్రాయాలను వెల్లడి చేయడం జరిగింది. అందరి అభిప్రాయాలకు అనుగుణంగా రెండు తీర్మానాలు చేయడం జరిగింది. 5:1 ప్రకారం గ్రేడ్ వన్ కేడర్ స్ట్రెంత్ ఏర్పాటు చేయాలని,వసతి గృహ సంక్షేమ అధికారుల ప్రమోషన్లు తెలంగాణ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 16 హెచ్ ప్రకారం ఇవ్వాలని అందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి నెల్లూరీ నాగేశ్వరరావు, కోశాధికారి కె.తిరుపతిరావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కె.కృష్ణ, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు టి.రాంబాబు, టీఎన్జీవోస్ కార్యవర్గ సభ్యురాలు నెల్లూరీ విజయ, ఖమ్మం జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు భద్రాద్రి జోన్ లోని వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో రోడ్ల నిర్మాణం జరగాలి.....

**-పందిళ్ళపల్లి నామవరం బీటీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులు....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–** మండల పరిధిలోనిపందిళ్ళపల్లి నుండి మత్కేపల్లి వరకు కొత్తగా చేపడుతున్న 7.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ యస్ ఈ రామానుజ స్వామి డిఈ కె. శ్రీనివాసరావు , ఏ ఈ రోహిత్ రోడ్డును తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలు పాటించేలా సూచనలు ఇచ్చారు. ఈ రహదారి నిర్మాణానికి సుమారు రూ. 8 కోట్ల 50 లక్షల వ్యయం అంచనా వేయబడింది. నిర్మాణం గణనీయంగా సాగుతూ ప్రజలకు సౌలభ్యం కలిగించాలనే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ప్రజలు పూర్తిగా సహకరించాలని, ఈ ప్రాంత అభివృద్ధికి ఇది ముఖ్యమైన అడుగుగా భావించాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలి...

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు**

**-వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా ప్రధాన ఆసుపత్రిలో వసతులు, వైద్య కళాశాల లో సౌకర్యాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సౌకర్యాల మెరుగుపర్చుటకు చర్యలు చేపట్టాలన్నారు. టాయిలెట్ల మరమ్మత్తులు, అవసరమైన క్రొత్త తాయిలెట్ల నిర్మాణంనకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విభాగాల వారిగా కావాల్సిన సౌకర్యాల నివేదిక ఇవ్వాలన్నారు. ఓపి గదులు చిన్నవిగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉన్నట్లు, సరిపోవు విధంగా ప్రత్యామ్నాయ గదులు చూడాలన్నారు. మరో అంతస్తు, లిఫ్ట్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. రేడియాలజిస్ట్ తదితర కావాల్సిన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పై నియామకానికి చర్యలు తీసుకోవాలని, కావాల్సిన పరికరాలు, టెస్టింగ్ కిట్స్, మందుల జాబితా సమర్పించాలన్నారు. ఎలక్ట్రిషియన్, ప్లంబర్ లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల వసతులు, మరమ్మతులపై దృష్టి పెట్టాలన్నారు. ఆరోగ్యశ్రీ వార్డ్ ను అభివృద్ధి చేయాలన్నారు. ఆరోగ్యం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కని, ప్రజలకు నాణ్యమైన వైద్య సదు పాయాలు అందించే బాధ్యత మనపై ఉందని కలెక్టర్ అన్నారు. ప్రతి విభాగాధిపతిని వారి వారి విభాగంలో సమస్యల గురించి అడిగి తెలుసు కున్నారు. అత్యవసర సౌకర్యాల విషయమై వెంటనే చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. వైద్యాధికారులు సేవాదృక్పథంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. సైదులు, వైద్యాధికారులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ షఫీయుల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం.......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఖమ్మంలోని ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** అనుమానాస్పద పరిస్థితుల్లో మరణానికి గల కారణాలను తెలుసుకోవడం నేర పరిశోధనలో అత్యంత కీలకమని, ఇటువంటి సమయంలో ఫోరెన్సిక్ నివేదికలతో కేసుల పరిష్కారం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం స్థానిక జూబ్లీపురలోని పాత జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ భవనంలో ఉన్న ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ పని తీరును సైంటిఫిక్ అధికారిణి డా. వి. నాగలక్ష్మి, జిల్లా కలెక్టర్ కు పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ న్యాయ వైజ్ఞానిక శాస్త్ర ప్రయోగశాల ద్వారా ఫోక్సో, మహిళలపై నేరాలు, ఇతర నేరాల కేసులలో అవసరమైన ఆధారాలు సులభంగా పరిరక్షించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆడియో, వీడియో సరిగ్గా ఉందా లేదా వంటి అంశాలు కూడా ఫోరెన్సిక్ నివేదికలో బయటపడతాయని, సాంకేతిక ఆధారాలతో కేసులు పరిష్కరించేందుకు ఫోరెన్సిక్ నివేదికలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. అనంతరం నిరుపయోగంగా ఉన్న జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయ అదనపు భవనాన్ని పరిశీలించి మరమ్మతులు నిర్వహించి ఉపయోగంలోకి తీసుకొని రావాలని, మరమ్మతులకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి అయూబ్ ఖాన్, సైంటిఫిక్ అధికారి కే. సుధాకర్, ఏ.ఓ. నరసింహా, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## అన్ని రంగాల్లో ఆడపిల్లలదే అగ్రస్థానం

**-స్పెషల్ ఆఫీసర్ పురంధర్.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

విద్యా,వైద్య, క్రీడారంగం తదితర అన్ని రంగాలలో మహిళలు సాధించే విజయాలు అగ్రస్థానంలో ఉన్నాయని మండల స్పెషల్ ఆఫీసర్ అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామంలో ఇనుముల ప్రియాంక,ముత్తయ్య దంపతుల గృహములో నిర్వహించిన మా ఇంటి మన దీపం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి పురంధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పురంధర్ మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేటి జన్మోత్సవవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం ను బాలింతల గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులందరినీ సన్మానించే విధానాన్ని అభినందించారు. ఏ సిడిపిఓ మెహరున్నిసా పర్యవేక్షణలో ఇనుముల ప్రియాంక, ముత్తయ్య దంపతులను, కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్,ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం పోషణ పక్వాడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉపేంద్రయ్య, గ్రామ కార్యదర్శి ధనలక్ష్మి, ఏఎన్ఎంలు త్రివేణి, అరుణ,వెంకట నరసమ్మ, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్ష్మి, గ్రేస్ అమ్మ, సీతామహాలక్ష్మి, నాగ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-అమ్మాయిలను బాగా చదివించాలి**

**-ప్రేమానురాగాలకు ప్రతీకైన అమ్మాయి పుట్టడం అదృష్టం,-సన్నబియ్యం లబ్ధిదారులైన అమ్మాయి తల్లిదండ్రులతో కలిసి భోజనం**

**-సారధినగర్ లో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి, స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రేమానురాగాలకు ప్రతీకైన ఆడపిల్ల పుట్టడం తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో భాగంగా ఖమ్మం పట్టణం సారధి నగర్ లోని మౌనిక - సురేష్ దంపతులకు 2025, మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా బుధవారం ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, బట్టలు, సర్టిఫికెట్ అందించి తల్లిదండ్రులను, అత్తమామలు ఆరూరి మంగమ్మ, ఆరూరి నరసింహాలను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులకు భగవంతుడు ఇచ్చిన ఆత్మీయ కానుక ఆడపిల్ల అని, ఆడపిల్ల పుడితే భారంగా భావించకుండా అదృష్టంగా భావించి అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.

ఇంటిలో అమ్మాయిలు ఉంటే ఇల్లు కళ కళ లాడుతుందని, ప్రతి ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి గొప్ప పేరు తీసుకుని వస్తుందని అన్నారు.మౌనిక - సురేష్ దంపతుల కోరిక మేరకు పెద్ద పాప రితికకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాసం గావించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం అందిన వివరాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ రవి కుమార్, సిడీపీఓ వీరభద్రమ్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -అటవీ, రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం చేయాలి.**

**-అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలనిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, అటవీ, రెవెన్యూ భూముల సమస్యలపై అటవీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికాబద్ద చర్యలు చేపట్టామన్నారు. పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రవేశ ద్వారం సిద్ధమవుతున్నట్లు అన్నారు. ప్లాట్ ఫామ్స్, రిషిప్షన్ సెంటర్, సఫారీ కోసం అంతర్గత రోడ్లు, సోలార్ వాటర్ తదితర సౌకర్యాల కల్పన జరుగుతున్నట్లు అన్నారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వనదర్శిని కార్యక్రమం క్రింద వందలాది విద్యార్థులు పులిగుండాల సందర్శించారన్నారు. జమలాపురం ఎకో టూరిజం పార్క్ పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు. టాయిలెట్ బ్లాకులు, సెక్యూరిటీ క్యాబిన్, వసతుల కల్పన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. వెలుగుమట్ల లో ఇటీవల అగ్ని ప్రమాదం కావాలని చేసిందని, కేసు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. హరితనిధి తో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నామన్నారు. సత్తుపల్లి నీలాద్రి అర్బన్ పార్క్ అభివృద్ధి కి చర్యలు చేపట్టామన్నారు. సీఎ భూముల అప్పగింతలో సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. 201 హెక్టార్ల సిఏ భూములు ఇచ్చినట్లు, ఇంకనూ 122 ఎకరాల సిఏ భూమి అప్పగించాల్సి ఉందన్నారు. ముచ్చర్ల, సింగరేణి, గుబ్బకుర్తి సిఏ బ్లాకుల్లో సమస్యలు ఉన్నట్లు, వీటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.జిల్లాలో 23 వైల్డ్ లైఫ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో కొన్నిచోట్ల గిరిజనులకు ఆర్వోఎఫార్ పట్టాలు ఇచ్చిన చోట బోర్లు మంజూరు చేసినట్లు, సోలార్ లైన్ కి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పులిగుండాల ఎకో టూరిజం పై రూపొందించిన కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింపశరావు, రాజేందర్, ఎఫ్డివో మంజుల, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుంది .....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-విద్యార్థిని, విద్యార్థులు ఉన్న అవకాశాలను వినియోగించుకొని గొప్ప స్థాయికి ఎదగాలి..**

**-బీఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్య తోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపుతో పాటు మనకు అస్తిత్వం లభిస్తుందని, భవిష్య త్తులో బంగారు బాటకు చదువు దోహదపడు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం డా. బీఆర్. అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వార్షికోత్సవ వేడుకల్లో బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. విద్యార్థినిలు ప్రదర్శిం చిన ప్రదర్శనలు కలెక్టర్ తో పాటు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం మనకు అందుతున్న అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాని సాధన కోసం ప్రణాళికా బద్ధంగా శ్రమించాలని, మనం ఎటువంటి పరిస్థితుల నుంచి వచ్చిన ఉన్న సదుపాయాలు, విద్యను వినియోగించి గొప్ప విజయాలు సాధించవ చ్చని కలెక్టర్ తెలిపారు. బాలికలు చిన్న లక్ష్యాలు కాకుండా పెద్ద కలలు కనాలని, విద్యార్థినులకు కెరియర్ గైడెన్స్ ఇచ్చేందుకు అవసరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. జీవితంలో మనం గొప్ప స్థాయికి చేరుకున్న తర్వాత సమాజంలో నలుగురికి సహాయం అందించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని అన్నారు. మన స్నేహితులలో ఎవరైనా ఇబ్బందికర పరిస్థితిలో ఉంటే సహాయం అందించాలని, ఇతరులతో కలిసి ఎదిగే ఆలోచన పెట్టుకోవాలని అన్నారు. ప్రతిరోజు మనకు అనేక ఆటంకాలు వస్తాయని, వాటిని ఎలా దాటుతామనే అంశంలో విజేత ఉంటారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకులాల బాధ్యులు రాజలక్ష్మి , స్వరూప రాణి, ఎన్నారై పౌండేషన్ భాధ్యులు రామకృష్ణ, బాబు బాయన్న, కట్టా సాగర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవన్ కు ఎంపీ సహకారం



వైరాసూర్యమేజర్ న్యూస్::-
వైరాలో పెన్షనర్ల సౌకర్యార్థం మీటింగ్ హాల్ నిర్మాణ కోసం ఎంపీ నిధుల నుండి ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సహకారం అందిస్తానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు శ్రీ రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. బొర్రా రాజశేఖర్ సహకారంతో వైరా మండల పెన్షనర్స్ సంఘ ప్రధాన కార్యదర్శి టీవీ కృష్ణయ్య సూరి ఆధ్వర్యంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుకళ్యాణం కృష్ణయ్య ఎం సుబ్బయ్య జిల్లా కార్యదర్శి తాళ్లూరు వేణు వైరా మండల శాఖ బాధ్యులు చల్లా కృష్ణారావు జి సుబ్బయ్య సామినేని వెంకటేశ్వరరావు కే. నాగేశ్వరరావు ఎంపీ ని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య గారు మాట్లాడుతూ పెన్షనర్లకు ఆదాయపు పన్ను మినహాయింపు గురించి పార్లమెంటులో విన్నవించవలసినదిగా ఎంపి ని కోరనైనది .అనంతరం ఎంపి మాట్లాడుతూ వైరా పెన్షనర్స్ భవన్ కు తప్పక ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక సహకారం అందిస్తానని పెన్షనర్లకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం తప్పక కృషి చేస్తానని తెలిపారు,

## పెరిగిన వంటగ్యాస్,చమురు ధరలను నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

### -పేదలకు పన్నులు,సంపన్నులకు రాయితీలతో దేశంలో మోడీ పాలన

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్,చమురు ధరలను నిరసనస్తూ బుధవారం మండల కేంద్రం కొమురం భీం సెంటర్ వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు.సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పందా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్య దర్శి వర్గ నాయకులు జాటోత్ కృష్ణ వంట గ్యాస్,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని పేర్కొన్నారు.పేదలపై పన్నులు పెంచుతూ..సంపన్నులకు రాయితీలు కల్పిస్తు నరేంద్ర మోడీ దేశంలో పాలన సాగిస్తున్నాడని జాటోత్ కృష్ణ తీవ్రంగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులు,కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. దేశ పేదల నిత్యవసర వస్తువుల ధరలు,పన్నులు పెంచి ప్రజల వెన్నువిరుస్తున్నారని,ప్రపంచవ్యాప్తంగా చమురు-క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా..దేశ పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ పెట్రోల్, వంట గ్యాస్, నిత్యావసర ధరలు పెంచడం సిగ్గుచేటన్నారు.మతం మత్తులో దేశ ప్రజలను ముంచి దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పరిష్కరించి గాడిన పెట్టడంలో ప్రధాని మోడీ విఫలమయ్యారని పేర్కొన్నారు. ప్రజల ఆర్థిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రధాని మోడీ పెంచిన వంట గ్యాస్, చమురు, నిత్యవసర ధరలను తాగించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ జూలూరుపాడు మండల కార్యదర్శి బానోతు ధర్మ,జిల్లా నా యకులు గోపాల్ రావు,మండల నాయకులు రాయల సిద్ధు,తోటకూరి నరసింహారావు,లింగాల వీరభద్రం,ఇరప రాజు,కల్తీ నాగేశ్వరావు,పైద ధనమ్మ, ఇరప పుష్ప, అనసూర్య, కల్తీ శేఖర్, రమాదేవి, సాగర్, సాయి, రంజిత్, కుమార్, రాజేష్, నరేష్, భూక్య రాంబాబు, రమేష్ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

### -పేదలకు ఉచిత బియ్యం కేంద్ర ప్రభుత్వమే ఇస్తోంది,-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి ఉచితంగా 5 కేజీల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఒక కేజీ మాత్రమే ఇస్తుందని, మిగతావి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పేరును ఎక్కడా చెప్పడం లేదని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి రేషన్ బియ్యం కొరకు పదివేల కోట్ల రూపాయలు ఇచ్చిందని పేర్కొన్నారు.రేషన్ షాపుల్లో ఇచ్చే స్లిప్పుల్లో ప్రధానమంత్రి గరీబ్ అన్న యోజన అని ఉంటుందని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ కూడా ఉంటుందని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. ఈనెల 11వ తేదీన కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులు సమస్యలను తీసుకునేందుకు జెపి కిసాన్ మోర్చా బృందం క్షేత్రస్థాయిలో పర్యటి స్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,తెల్లం నరసింహారావు,భూక్య రమేష్,సిరిపురపు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి మృతి...

### -అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు...

### -నివాళులర్పించిన ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు...పలికారు.ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్ రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా.. పోలీస్ అధికారు లు,జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. వీఐపీలు, వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్, బాంబులు, మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీపీ మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని, అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు.కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు, శ్రీశైలం, సురేష్,అప్పలనాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-**



మండల పరిధిలో ఆనందపురం గ్రామంలో అశ్వాపురం మండలానికి చెందిన 44మందికి రూ 44 లక్షల 5వేల 104ల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు బుధవారం స్థానికవశాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు, ముస్లిం మైనారిటీలకు అందజేసినటువంటి కళ్యాణ్ లక్ష్మి చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణ , అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి భిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు మున్సిపల్ షాపులకు బహిరంగ వేలం

### -కమిషనర్ శ్రీకాంత్.

**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)**



ఇల్లందు పట్టణ పరిధిలోని జగదాంబ సెంటర్ వద్ద నిర్మించిన 16 దుకాణాములకు గాను 14 దుకాణములలో 7దుకాణములను రిజర్వేషన్ కింద కేటాయించబడినవని. మిగతా 8,9,11,12, 14,15,16 దుకాణములకు ఈనెల 15వ తేదీన బహిరంగ వేలము ద్వారా షాపులను కేటాయించబడునని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కొక్క షాపునకు నెలవారి అద్దె జీఎస్టీ తో కలుపుకొని రూ 3,407 లు గా నిర్ణయించ బడినదని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 14వ తేదీలోపల ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని 15వ తేదీన జరుగు మున్సిపల్ బహిరంగ వేలములలో పాల్గొనవలనని కమిషనర్ పేర్కొన్నారు. పూర్తి వివరములకు ఇల్లెందు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఫోన్ నెంబర్ 966 6 33 3359 ద్వారా ఆఫీస్ పని వేళలో తెలుసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ఆపద సమయంలో ఆపద్బాంధవులు అంబులెన్స్ డ్రైవర్స్

### - ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ యూనియన్ కార్యాలయం జిల్లా ప్రారంభం

### -జిల్లా అధ్యక్షులు బానోత్ మైదులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





: ఖమ్మం నగరంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ నూతన కార్యాలయం ను ట్రాఫిక్ సి.ఐ సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ.సాంబశివరావు మాట్లాడుతూ,అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ డ్రైవర్స్ ,టెక్నీషియన్స్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.కరోనా సమయం లో కూడా అంబులెన్స్ డ్రైవర్స్ ప్రాణాలకు తెగించి తమ సేవలను కొనసాగించారని అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి, సాంబశివరావు, జిల్లా అధ్యక్షులు బానోత్ మైదులు,ఉపాధ్యక్షులు ,ఐ. శ్రీకాంత్,కోశాధికారి యు.బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

## -రాజ్యాంగ స్ఫూర్తితో వాడవాడలా అంబేద్కర్ జయంతి సభలు నిర్వహించాలి, -భూక్యా వీరభద్రం

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని.రాజ్యాంగ స్ఫూర్తితో ఎప్రిల్ 11 నుంచి 14 వరకు వాడవాడలా అంబేద్కర్ జయంతి నిర్వహించాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. పార్టీ పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శుల సమావేశం బొంతు సమత అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ధర లీటరుకు 2 రూపాయలు పెంచడం వలన పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్రంగా భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల కాలం నుండి పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరను ఇష్టానుసారం పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా ధరల మీద ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను




తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు మనువాదానికి వ్యతిరేకంగా "రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం" నినాదంతో గ్రామ గ్రామాన, వాడవాడలా సదస్సులు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్రజాస్వామ్యాన్ని , లౌకికతత్వాన్ని, ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసి రాజ్యాంగం కల్పించిన హక్కులను ఎత్తివేసి మనువాదాన్ని, సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకురావాలనే బిజెపి నీచమైన ఆలోచనలను వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల మోహనరావు, సుధాకర్, రామారావు, బత్తిరన్న, నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, శాఖా కార్యదర్శులు పురుషోత్తమరావు, వెంకటేశ్వరరావు, మల్లికాంబ, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం సూర్య ప్రతినిధి**



ఖమ్మం మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మందడపు నరసింహారావు ఇటీవల మోకాలు చికిత్స ఆపరేషన్ చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం వీడియోస్ కాలనీ నందు వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,సీనియర్ నాయకులు సిరిపురపు సుదర్శన్,మాజీ ఆత్మకమిటీ చైర్మన్ భూక్య లక్ష్మణ్ నాయక్,భూక్య రాము,అజయ్,విజయ్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్ మృతికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..



**ఖమ్మం సూర్యప్రతినిధి**



సిపిఎం రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎర్రా శ్రీకాంత్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ .శ్రీకాంత్ మృతి వారి కుటుంబానికి మరియు పార్టీకి తీరని లోటని వారితో ఉన్న అనుబంధాన్నిగుర్తుచేసుకున్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ బుర్రి వెంకట్ కుమార్,మాటేటి నాగేశ్వరరావు,నాయకులు పాలడుగు పాపారావు, మందడపు రామకృష్ణ,మస్తాన్,ఖయుమ్,దడాల రఘు,ఎర్రా అప్పారావు,మాటేటి కిరణ్,లేలిన్,తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య వారసుల కుటుంబీకులతో భోజనాలు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

ఏకలవ్య వారసుల కుటుంబీకులతో కలిసి సన్న బియ్యంతో భోజనం చేసిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి డానియల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్ కిసాన్ కాంగ్రెస్మండలం అధ్యక్షుడు.చింత నిప్పు మాధవరావు.బుధవారం నాడు నారపునేని పల్లి లో ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్న బియ్యంతో లబ్ధిదారులైన (%ర్% ఎరుకల ) బాలకృష్ణఇంట వారి కుటుంబ సభ్యులతో కిసాన్ కాంగ్రెస్ నాయకులు భోజనాలు చేసినారు ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు కడుపు నింపటానికి ఈ చారిత్రాత్మక పథకం ఉపయోగపడుతుందని ఇకనుంచి బియ్యం మాఫియా ఉండదని గతంలో దళారులు రైస్ మిల్లర్లు అవినీతి అధికారులు కలిసి అనేక అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తుందని దీనివల్ల నిజంగా కష్టపడే రైతులకు మేలు జరుగుతుందని బోనస్ తో సన్న సాగు 60% పెరుగుతుందని గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మా ప్రభుత్వం 20 లక్షల మంది పేర్లు రేషన్ కార్డులో చేర్చారని మా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నామని నిరుద్యో




గులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తునామని అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గాంధీ అంబేద్కర్ల ను రాజ్యాంగాన్నీ తీవ్రంగా అవమానిస్తున్నారని దేశంలో అన్ని వ్యవస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్ప చెపుతున్నారని సీతారామ ప్రాజెక్ట్ వల్ల ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు పెట్టడం వల్ల ఆయిల్ ఫామ్ గెలల ధర డబుల్ అయిందని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మాధవరావు లబ్ధిదారులైన బాలకృష్ణ -రాధా. సాంబశివరావు. పెద్ద కట్టప్ప. కిట్టప్ప. ముసలమడుగు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు. సత్తెన పల్లి నరసింహారావు. నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ ర్యాలీ...

## -అంబేద్కర్, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన దుర్గాప్రసాద్, దయాకర్ రెడ్డి.

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కూసుమంచి చౌరస్తా వరకు జై భీమ్, జై బాపు,జై సంవిధాన్ అను పేరుతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ ను అవమానిస్తుందని, దేశంలోనే విద్యా వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు..పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరియు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.. ఈ




పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, మంకెన వాసు, బండారుపల్లి శ్రీనివాస్, బెల్లంకొండ శరత్, రమేష్ రెడ్డి నాగిరెడ్డి, ఆఫీస్ ఉద్దీన్, దామోదర్ రెడ్డి, పెంద్ర అంజయ్య, మహమ్మద్ రఫీ, జర్పుల శ్రీనివాస్, గుండా భూపాల్ రెడ్డి, ముద్ర బోయిన సత్యనారాయణ,బయ్య వినయ్, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ అంతిమ వీడ్కోలు లో పాల్గొన్న మాటేటి కుటుంబ సభ్యులు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

గత ఆదివారం నాడు మధురైలో సిపిఎం మహాసభలు జరుగుతున్న సందర్భంలో కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ తీవ్రమైన గుండెపోటుతో తుది శ్వాస వీడటం జరిగింది . బుధవారం అంతిమ సంస్కారాలు సందర్భంగా కాలువొడ్డు సెంటర్ నుండి వైకుంఠధామం వరకు మాటేటి కుటుంబ సభ్యులు రామారావు , నాగేశ్వరరావ , వెంకన్న , శ్రీను , కిరణ్ , రవి , రాకేష్ మరియు ఇతర కుటుంబ సభ్యులు అంతిమ వీడ్కోలు లో పాల్గొన్నారు .

## భద్రాద్రి బ్యాంకు 22వ శాఖ ప్రారంభం



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

భద్రాద్రి బ్యాంక్ 22 వ శాఖ ను బుధవారం మెయిన్ రోడ్ వైరా లో ప్రారంభించారు... చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి ముఖ్య అతిథి గా పాల్గొని ప్రారంభించారు..స్ట్రాంగ్ రూమ్ ను వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు.. క్యాష్ కౌంటర్ ను హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరావు పాల్గొని ప్రారంభించారు..ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అంచెల అంచెల గా ఒక్క శాఖ తో ప్రారంభం అయ్యి నేడు 22 వ శాఖను ప్రారంభించా మని..70 వేల మంది ఖాతా దారులు ఉన్నారని..బ్యాంక్ సుమారు 1000 కోట్ల టర్నోవర్ కలిగివుంది అని....కస్టమర్ల కు గృహ వ్యాపార చిన్న తరహా పరిశ్రమలు.. ఎడ్యుకేషన్ అన్ని రకాల లోన్స్ ఇస్తామని...బ్యాంక్ అన్ని రకాల సేవలను ప్రజలకు అందిస్తుంది అని చైర్మన్ తెలిపారు...ఈ కార్యక్రమం లో బ్యాంక్ సీఈఓదాసరి వేణుగోపాల్.. ప్రసాద్...వైస్ చైర్మన్ లు సన్నే ఉదయ్ ప్రతాప్..వేముల పల్లి వెంకటేశ్వరావు..బ్యాంక్ డైరెక్టర్స్ మేనేజర్ లు.. వైరా పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

వాసవి క్లబ్బులు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ ఆఫీసర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాసవి యూత్ క్లబ్ నకరికంటి జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చూపించుకునేందుకు వచ్చే మండల ప్రజల దాహాన్ని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. చలివేంద్రం నిర్వహణలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, రీజియన్ చైర్ పర్సన్ కొత్త రమేష్, డిస్టిక్ ఇంచార్జ్ ఆఫీసర్ అర్వపల్లి రామక్రిష్ణ, రీజియన్ సెక్రటరీ బోనగిరి యుగంధర్, జోర్ చైర్ పర్సన్ కందిబండ వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పెద్దలు అర్వపల్లి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు నకరికంటి జనార్ధన్, కార్యదర్శి బౌవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కోశాధికారి గుడిపాటి రామ్మూర్తి, వైద్యాధికారి సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, బహుజన ఉద్యమంలో ముందుంటా

**-మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను**

**-వీర నారీ మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానం**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావ్ పూలే, సావిత్రి భాయి పూలేల స్ఫూర్తితో దళిత, గిరిజన, బహుజన ఉద్యమంలో ఎప్పుడూ ముందుంటానని మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను అన్నారు. ప్రధానంగా ఈ వర్గాల మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, అణచి వేత, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సాగించే పోరాటాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. నూతనంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనును బుధవారం వీర నారీ మణుల ఆశయ సాధన సమితి, బీసీ మహిళా రిజర్వేషన్ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ కుల, లింగ వివక్షతో నేడు దళిత, గిరిజన,బహుజన మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం వుందన్నారు. మహిళల సమస్యలు, ఇబ్బదులను అధిగమించేందుకు ప్రభుత్వాలు వారికి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో మరింత ప్రాధాన్యమివ్వాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు పార్టీలు కూడా ప్రోత్సహించాలని శ్రీను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి, బీసీ మహిళా రిజర్వేషన్ వేదిక జిల్లా అధ్యక్షులు భూక్య ఉపేంద్ర బాయ్, ప్రధాన కార్యదర్శి భూక్య జ్యోతి, కార్యదర్శి స్పందన, సహాయ కార్యదర్శులు విజయ, లక్ష్మి, కార్యాలయ ఇంచార్జి త్రివేణి, అధికార ప్రతినిధి లక్ష్మి, గౌర సలహాదారుడు భవాని పాల్గొన్నారు.

## ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఆడపిల్లను పెరగనిద్దాం...

**-దిడుగుపాడులో ఘనంగా 'మా ఇంటి మణి దీపం' కార్యక్రమం**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడు లో అధికారులు బుధవారం మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల ఆడపిల్లకు జన్మించిన గద్దల అఖిల నరేంద్ర దంపతుల ఇంటికి వచ్చిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు , కమిషనర్ సంపత్, డా.వీరబాబు సిడిపిఓ బాల త్రిపుర సుందరి, సూపర్‌వైజర్లు ఆడపిల్ల పుట్టుక పేరుతో వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, కుటుంబ సభ్యులు, ఇంటిని అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం గద్దల అఖిల, నరేంద్ర దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. పూలు పండ్లు ఇచ్చి చిన్నారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని దివ్య దంపతులకు అందించారుఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఏఎన్ఎం శోభారాణి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపూడిలో'మా ఇంటి మన దీపం

**వైరాసూర్యమేజర్ న్యూస్ :-**



వైరా మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలో బుధవారం అధికారులు మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని వరికూటి మమత, వేణుగోపాల్ దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన మండల స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, ఎంపీడీవో సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బీ జాన్ బి ఆడపిల్ల పుట్టుక పేరుతో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు,కుటుంబ సభ్యులు వెంటనే అందంగా అలంకరించారు.ఆడపిల్లను పుట్టనిద్దాం...ఆడపిల్లను పెరగనిద్దాం...అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు.అనంతరం మమతా వేణుగోపాల్ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు.పూలు పండ్లు ఇచ్చి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసంప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతోపాటు భోజనాన్ని ఆరగించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బీజాన్ బి,శ్రీ లక్ష్మీ,సరిత, హెల్త్ సూపర్వైజర్ కనకతార, కార్యదర్శి కోట సునీత, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి పద్మ మనోజ గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# అణిచివేతను ఎదురించిన సీతమ్మ..భూక్యా, బొంతు

**–చిత్రపటానికి నివాళి అర్పించిన సిపిఎంపార్టీ శ్రేణులు..**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

కమ్యూనిస్టు పార్టీ ల ప్రభావం పెరుగుతుందని గత 23 ఎడ్ల క్రితం అంచి వేయాలని ఆనాటి ప్రభుత్వం ప్రయత్నాన్ని ఎదురొడ్డి నిలిచి సీతమ్మ సిపిఎం కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిందని ఆమె లేని లోటు తీరదని డివిజన్ కార్యదర్శి భూక్యా. వీరభద్రం,జిల్లా కార్యవర్గ సభ్యులు బొంతురాంబాబు అన్నారు. మండలంలోని సింగరాయుపాలెం గ్రామానికిచేందిన దొడ్డపునేని సీతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే.బుదవారం నిర్వహించిన ఆమె దశ దిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని.సుదర్శన్,జిల్లా కార్యదర్శి నున్నా.నాగేశ్వరావు,వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా.వీరభద్రం సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యుల కృష్ణార్జున రావు,జ్యోతి లను పరామర్శించారు.అనంతరం వడ్లమూడి.నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా భూక్యవీరభద్రం నాయక్, బొంతు రాంబాబు మాట్లాడుతూ సిపిఎం పార్టీతో దొడ్డపునేని విడరాని బంధం వుందని పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల సమస్య పరిష్కారం కోసం కృషి చేసే రామయ్య 1988–1995 వరకు సర్పంచ్ గా పనిచేశారని ఆనాటి స్ఫూర్తితో ఇప్పటికీ గ్రామంలో పార్టీ బలంగానే



వుందని 2018 నుండి 2023 వరకు కోడలు జ్యోతి సర్పంచ్ గా పనిచేశారని గుర్తు చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సిపిఎం పార్టీ కీలకంకావలన్నారు.సీతమ్మ ఆశయా సాధనకై ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పు. కృష్ణయ్య,తాల్లపల్లి,చేరుకుమల్లి. కుటుంబరావు,చింతనిప్పుచలపతి, బోయినపల్లిశ్రీను,సంక్రాంతి నరసయ్య,రోషన్ బెగ్,ఎస్కే అఫ్జల్,రాజక సంఘం జిల్లా కార్యదర్శి ఆన్నారపు వేంకటేశ్వర్లు,మాజీ ఎంపిపి వడ్లమూడి ఉమరాణి,తాళ్ళపల్లి విజయ,రజిత,పార్టీ గ్రామ కార్యదర్శి మిద్దేరామరావు,పాసంగులపాటి శ్రీను,ఏలూరి,శ్రీను,మట్ట వేంకటేశ్వర్లు ,శ్రీనివాసరావు పాల్గొని నివాళులు అర్పించారు.

## వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**




వాసవి క్లబ్బులు ఎల్లప్పుడూ సామాజిక సేవా కార్యక్ర మాలలో ముందు వం ˇసలో ఉంటాయని వాసవి క్లబ్ ఇంటర్నే షనల్ మల్టిపుల్ ఆఫీ సర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. కూసు మంచి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాసవి యూత్ క్లబ్ నకరికంటి జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేం ద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చూపించుకునేందుకు వచ్చే మండల ప్రజల దాహాన్ని తీర్చడానికి వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. చలివేంద్రం నిర్వహణలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, రీజియన్ చైర్ పర్సన్ కొత్త రమేష్, డిస్టిక్ ఇంచార్జ్ ఆఫీసర్ అర్వపల్లి రామక్రిష్ణ, రీజియన్ సెక్రటరీ బోనగిరి యుగంధర్, జోర్ చైర్ పర్సన్ కందిబండ వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ పెద్దలు అర్వపల్లి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు నకరికంటి జనార్ధన్, కార్యదర్శి బౌవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కోశాధికారి గుడిపాటి రామ్మూర్తి, వైద్యాధికారి సాయికుమార్, హాస్పిటల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మదీనా టీ స్టాల్ సెంటర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ వితరణ

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం నగరం రైల్వే స్టేషన్ సమీపంలో గల మదిన టీ స్టాల్ సెంటర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో సలీం భాయ్, మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి, గమని చిరంజీవి, కిషోర్, మాదంశెట్టి వెంకటరమణ, పాశం విజయ్ కుమార్, ప్రతాప్, సుధాకర్, వెంకన్న, ముజాహిద్, మహమ్మద్ మహబూబ్, మిత్రబృందం పాల్గొన్నారు

## నేషనల్ హైవే పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి...

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**
**–భూసేకరణ సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
**–మున్నేరు రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతం చేయాలి**
**–సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమస్యలు పరిష్కరించాలి.**
**–నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**





నేషనల్ హైవే పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి నేషనల్ హైవే, మున్నేరు రిటైనింగ్ వాల్, కిష్టారం గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ హైవే ప్రాజెక్టుల పూర్తికి కావాల్సిన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా సమస్యలు, పెండింగ్ భూసేకరణ, పనుల అడ్డగింత ఎక్కడైనా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ జరిగిన చోట పంటలు ఉంటే, పంట కోతల వరకు అగాలన్నారు. ఆర్బిటిషన్ పెట్టి, సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం ప్రభుత్వ భూమి, ప్రయివేటు భూ యజమానులు భూసేకరణకు అంగీకరించిన చోట పనులు చేపట్టి వేగంగా పూర్తిచేయాలన్నారు. భూనిర్వాసితులకు కేటాయించిన భూమి వద్ద లే అవుట్ బోర్డులు పెట్టి, ఏర్పాటుచేయనున్న వసతుల గురించి తెలియజేయాలన్నారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. జనావాసాల దగ్గరలో ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. టైం బాండ్ పెట్టుకొని, పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సింగరేణి ప్రభావిత కిష్టారం గ్రామ సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్లాంటేషన్, స్ప్రెయింగ్ తదితర పనులు పూర్తిచేయాలన్నారు. పర్యావరణ రక్షణ చర్యలు చేపట్టి, ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, సింగరేణి జీఎం శాలం రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పిలో వీర నారీమణుల సదస్సు

**– : జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



మహిళలు , విద్య బి చట్టాలు , పరిష్కార మార్గా లు అనే అంశాలపై వీరనా రీమ ణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలు లో తలపెట్టిన సదస్సుకు హాజరు కావాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ మిల్ ఖాన్ ను బుధవారం సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేం ద్రబాయి , సమితి నాయకులు జ్యోతి ,స్పందన ,విజయలక్ష్మి, త్రివేణి, పీ. లక్ష్మి, కవిత ,లలిత, ఝాన్సీ ,ప్రమీల లు ఆహ్వానం పలికారు. జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ శ్రీజ , డి ఆర్ డి ఏ పిడి. సన్యాసయ్య , ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డిడి. విజయలక్ష్మి , డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి లను కూడా కలుసుకుని , సదసు కు రావాలని ఆహ్వానం పలికారు. ఈనెల పదవ తేదీ నుండి మహనీయుల జయంతి మాస ఉత్సవాలను పురస్కరించుకొనీ ఈ సదస్సు నిర్వహిస్తున్నమని పదవ తేదీన , గురువారం ఉదయం 10 గంటల నుంచి ఈ సదస్సు ప్రారంభమవుతుందని ప్రకటించారు. సదస్సు కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ , దక్షిణాది జేఏసీ చైర్మన్ , మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ఉస్మానియా గాలి వినోద్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు . మ హిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని సమితి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు .

## ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ యూనియన్ కార్యాలయం జిల్లా ప్రారంభం

**–జిల్లా అధ్యక్షులు బానోత్ మైదులు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





ఖమ్మం నగరంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ నూతన కార్యాలయం ను ట్రాఫిక్ సి.ఐ సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ.సతీష్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ డ్రైవర్స్ ,టెక్నీషియన్స్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. కరోనా సమయం లో కూడా అంబులెన్స్ డ్రైవర్స్ ప్రాణాలకు తెగించి తమ సేవలను కొనసాగించారని అన్నారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి,పి.మహేష్, జిల్లా అధ్యక్షులు బానోత్ మైదులు,ఉపాధ్యక్షులు ,ఐ. సైదులు,కోశాధికారి యు.బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఈద్ మిలాప్‌లు మత సామరస్యానికి వేదికలు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



ఈద్ మిలాప్ వంటి కార్యక్రమాలు మతసామం ˇస్యానికి వేదికల వంటివన్నీ పలువురు వక ్తలు పేర్కొన్నారు. బుధ వారం ఇందిరా నగర్ లో జమాతే ఇస్లామీ హింద్( జే ఐ హెచ్ , ఇం దిరా నగర్ శాఖ మహిళా విభాగం ) ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షురాలు అస్మా అంజుమ్ , ఇందిరా నగర్ శాఖ అధ్యక్షురాలు హుస్సేన్ బి , ఉపాధ్యక్షురాలు ఆరిఫా , జ హే రా ఫాతిమా , ప్రభుత్వ ఉపాధ్యాయులు జ్యోతి , మహిళా నాయకురాలు కవిత , ప్రోగ్రాం కన్వీనర్ నాజియా లు మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో గడిపారూ... అదేవిధంగా మిగతా 11 మాసాలు కూడా గడపాలని సూచించారు. పుట్టిన ప్రతి వ్యక్తి గిట్టక తప్పదని అలాంటి క్షణ భంగురం వంటి జీవితంలో అసూయ ,ద్వేషాలు , కక్షలు, కార్పన్యాలు అనవసరమని తెలిపారు. కార్యక్రమం అనంతరం పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ తెలుగు ప్రతులను నిర్వాహకులు అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు శైలజ , సుశీల, మాధవి, సాజిదా, తస్లీమ్ ,సాలెహ బేగం , సాలెహ పర్వీన్, షమీం ,రెహమత్, రాఫియా, సీమ, హఫ్స ,నిలోఫర్ , సబిహ , నైమా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నాటు తుపాకుల కలకలం

### తుపాకులతో సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులు

### అరెస్ట్ చేసిన అటవీ అధికారులు



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మండలంలో నాటుతుపాకులతో సంచరిస్తున్న వ్యక్తులను అటవీ అధికారులు బుధవారం అరెస్ట్ చేయడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండల శివారు గుబ్బలమంగమ్మగుడి సమీప అటవీ ప్రాంతంలో కావిడగుండ్ల ఎఫ్ఎస్ఓ, కంట్లం ఎఫ్‌బిఓ, కంట్లం బేస్‌క్యాంప్ సిబ్బంది గస్తీ చేస్తున్న క్రమంలో కారం రవి, కామ మంగబాబు, నంజం నవీన్ అనే ముగ్గురు వ్యక్తులు రెండు నాటు తుపాకులతో కనిపించారు. వెంటనే అటవీ సిబ్బంది వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న రెండు నాటు తుపాకులను స్వాధీనం చేసుకొని అశ్వారావుపేట అటవీ రేంజ్ కార్యాలయానికి తీసుకువచ్చారు. నిందితులను విచారించగా వారిది ఆంధ్రాలోని ఏలూరుజిల్లా బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామంగా తెలిసింది. వారు అడవి జంతువులను నాటు తుపాకులతో వేటాడుటకు వెళ్తుండగా మార్గమధ్యలో అటవీ అధికారులు పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు. వారి వద్ద ఇతర మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నారు.

# విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**లక్ష్మీదేవిపల్లి ,సూర్య(మేజర్ న్యూస్)–** ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ రోడ్‌లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అభినందన మహోత్సవంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సూరిశెట్టి ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సూరిశెట్టి గత 42 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో పనిచేసి రాష్ట్ర, జిల్లా స్థాయి సేవా పతకాలు అందుకున్నారన్నారు. వివిధ హోదాలలో పోలీస్ సంఘం లో 25 సంవత్సరాలు పనిచేసి మన్ననలు పొందారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి

### సిపిఎం డిమాండ్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడాన్ని సిపిఎం టేకులపల్లి మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు.ప్రజల పై భారాలు మోపుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్న బిజెపి, ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజలపై మోయలేని భారాలు వేయడం సిగ్గు చేటన్నారు. బిజెపి ప్రభుత్వానికి ప్రజా పోరాటాల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కుంజ రమేష్, పూనెం స్వామి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### కంపెనీలు,ఏజెంట్ లపై చర్యలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** అధిక దిగుబడితో లాభాలు పొందవచ్చని రైతులను నమ్మబలికించిన వివిధ మొక్కజొన్న విత్తనాల కంపెనీ యాజమాన్యం,ఏజంట్లపై చర్యలు తీసుకుని, మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేసారు. మండలంలోని వినోభనగర్ గ్రామంలో మొక్కజొన్న పంట సాగు చేసి నష్టపోయిన రైతులతో కలిసి బుధవారం స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం సమక్షంలో మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ కు వినతి పత్రాన్ని అందచేసారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలో అనేక మంది రైతులు వివిధ కంపెనీలకు చెందిన ఆడ మగ(మేల్ ఫిమేల్)మొక్కజొన్న పంటను సాగు చేసారని, విత్తనాలు వేసే సమయంలో కంపెనీల యాజమాన్యం,ఏజెంట్లు రైతులకు తమ కంపెనీ విత్తనాలు వాడితే అధిక లాభాలు పొందవచ్చని మాయమాటలు చెప్పి.. కంపెనీవారే పంటను కొనుగోలు చేస్తామని హామీలు ఇచ్చి నేడు పంట దిగుబడి సరిగా రాలేదనే సాకుతో మొక్కజొన్న పంటను కోయకుండా కంపెనీలు ఏజెంట్ పట్టించుకోకుండా తిరుగుతున్నారని తెలిపారు. దీంతో పంటను సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.పలు విత్తనాల కంపెనీలకు చెందిన విత్తనాలను హిమామ్ నగర్ చెందిన ఒక ఏజెంట్ ద్వారా రైతులు సాగు చేశారని ఆంధ్రా నుంచి వచ్చిన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలను అంట గట్టి కనిపించకుండా పోయారని ఏఓ కు వివరించారు.ఏన్కూర్ మండలం హిమామ్ నగర్ కు చెందిన ఏజెంట్ పట్టి పట్టనట్లుగా వ్యవరిస్తున్నాడని,రైతులు పలుమార్లు సంప్రదించిన మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండని మొండిగా మాట్లాడుతున్నాడని, ఏజెంట్,డీలర్ల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.పంట నష్టపోయిన రైతులను వ్యవసాయ రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని జాటోత్ కృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోపాలరావు, బానోత్ ధర్మ, భూక్య బాలు, గంగావతి లక్ష్మణ్, భూక్య వస్రాం, బానోతు బాలు,ధరంసోత్ హనుమంతు,బానోతు వెంకటేష్, గంగావత రమేష్, మోతిరామ్, ప్రసాద్, మాలోత్ ప్రశాంత్, బానోత్ వెంకటేష్, పవన్, రైతులు పాల్గొన్నారు.

# ఇల్లందు సిపిఐ కార్యాలయంలో ఘనంగా చంద్ర నాగేశ్వరరావుకు ఘన నివాళులు

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలలో ఒకరైన చంద్రా రాజేశ్వరరావు 31 వ వర్ధంతిని బుధవారం ఇల్లందు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిపారు. ఆయన చిత్రపటానికి సిపిఐ పార్టీ శ్రేణులు నాయకులు పూలు చల్లి రెడ్ సెల్యూట్ చేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. సారయ్య మాట్లాడుతూ తన యావదాస్తిని పేద ప్రజలకు పంచిన మహా వ్యక్తి చంద్రా రాజేశ్వరరావు త్యాగశీలి అని పేర్కొన్నారు. చంద్ర రాజేశ్వరరావు స్వతంత్ర సమరయోధుడే కాక తెలంగాణ సాయుధ పోరాట యోధుడుగా ముందు వరుసలో ఉండి జనసేన దళ్ స్థాపించి బెజవాడ రౌడీల గుండాల్లో సింహ స్వప్నం గా నిలిచిన మహోన్నత వ్యక్తి అని ఆయన కొనియాడారు.



ఆయన దేశభక్తిని, ఆయన సేవ స్ఫూర్తిని త్యాగశీలతను నేటి యువతి యువకులు గుర్తెరిగి ఆయన ఆ శ ‍ య ‍ ా ల న ం ముందుకు తీసుకుపోవాలని సారయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భాస శ్రీనివాసరావు, బొల్లి కొమరయ్య, మోజేష్, కాశ బోయిన నాగేష్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బజారుఆంజనేయులుగౌడ్, గూళ్ల ధర్మేందర్, ఎస్కే వలి తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర రాజేశ్వర్‌రావు ధన్యజీవి

### సిఆర్ ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు పునరంకితం కావాలి

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

### సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సిఆర్ 31 వర్ధంతి




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్ )–** దేశవ్యాప్తంగా భూ పోరాటాలకు శ్రీకారం చుట్టి నిరుపేద కుటుంబాలకు జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు ధన్యజీవి అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సిపిఐ అగ్రనాయకులు, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్‌రావు 31వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేసిన మహానీయుడు చంద్ర రాజేశ్వర్‌రావు అని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను, ఉద్యమాల అణచివేతకు పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఆరు దశాబ్ధాల క్రితమే జనసేవాదళ్‌ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత సీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతికోసం అహర్నిషలు శ్రమించి అమరులైన నాటి నాయకులు చూపిన మార్గంలో పయనించి ప్రజా ఉద్యమాలకు నిర్మించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వేములపల్లి శ్రీను, వైఎస్ గిరి, బిక్కులాల్, కొంగర అప్పారావు, చల్లా కృష్ణ, అమృత రావు, ఆదినారాయణ, కృష్ణ, బాలాజీ, రాము, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, రామారావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రానికి ఫ్యాన్ వితరణ

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని బోడు గ్రామపంచాయతీ పరిధిలోగల పాతర్లగడ్డ అంగన్ వాడి కేంద్రానికి టేకులపల్లి మండలయూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సిలింగ్ ఫ్యాన్ బుధవారం వితరణ చేసారు . ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుచిలువేరు. చంద్రశేఖర్, తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ భూక్యా వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారపు రవి కుమార్, కుంజా సాంబయ్య, సూరె వీరాస్వామి, మేకల స్వామి,



పూజారి సంపత్, చింత కళ్యాణ్, శ్రీను, రఘు అంగన్ వాడి టీచర్ బండ రమణ, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
గురువారం 10, ఏప్రిల్ 2025

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలి

**స్వామినాథన్ కమిటీ సిఫార్సులను తక్షణమే అమలు చేయాలి**

**షరతులు లేకుండా రైతుల రూ 2 లక్షల బ్యాంకు రుణాలను మాఫీ చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రైతులకు ప్రత్యేకంగా బడ్జెట్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని ఆరోపించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. మిర్చి కింటాకు రూ 25 వేల ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పత్తికి కింటాకు రూ 16 వేల మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు ఇచ్చేవారని గత పదిహేళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వం సబ్సిడీని ఎత్తివేసిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ యంత్రాలకు సబ్సిడీ ఇచ్చి రైతులకు యంత్రాలను అందించాలని కోరారు. అనాదిగా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాల్సిందేనని, ఫారెస్ట్ అధికారులు కవ్వింపు చర్యలకు పాల్పడద్దని, రైతులు పోడు సాగుదారులు పట్ల గత ప్రభుత్వం వ్యవహరించిన విధంగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే పోరాటాలు చేయక తప్పదని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్రే కుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో రైతు సంఘం జిల్లా నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, నారాటి రమేష్, సపవట్ రవి, విజయలక్ష్మి, సుబ్బారెడ్డి, సీతారాం రెడ్డి, కుమారి హనుమంతరావు, వై ఎస్ గిరి, గుగులోత్ రామచందర్, భూక్య దసురు, గుండుపిన్ను వెంకటేశ్వర్లు, ఇమ్మానుయేల్, లక్ష్మీపతి, నునావత్ గోవింద్, బండి నాగేశ్వరరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధిని పెంపొందిచుట ప్రభుత్వ లక్ష్యం

**రాజీవ్ యూవ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి**

**ఈనెల 14 దరఖాస్తు చివరి తేది**

**జిల్లా వ్యాప్తంగా 14310మంది ఆన్లైన్ దరఖాస్తులు**

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, ఇ. ఇందిర**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బి.సి., ఎం.బి.సి. (సంచార జాతుల వారు), (19) బి.సి. ఫేడరేషన్ (రజక, నాయీబ్రాహ్మిణ్, వడ్డీర, భట్రాజు, కృష్ణబలిజ,పూసల, సగర, ఉప్పర, వాల్మికీ, బోయ, కుమ్మరి, శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మీర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ, కురుమ, లింగాయత్) ఇ.బి.సి. (ఇబీసీ,ఇడబ్ల్యూఎస్) (రెడ్డి, బ్రాహ్మణ, నెలమ, కరణం, వైశ్యులు, కమ్మ) యువతీ, యువకులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రాజీవ్ యువ వికాసం అనే పథకమును నూతనముగా ప్రవేశపెట్టినారు.ఈ పథకము ద్వారా యువతీ, యువకుల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధిని పెంపొందిచుట లక్ష్యము పెట్టుకున్నదని ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి యువకులు, వినియోగించుకోవలసినదిగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, ఇ. ఇందిర తెలియజేసినారు. పథకమునకు దరఖాస్తు చేసుకొనుటకు వెబ్సైట్ (టిజిఓబిఎంఎంఎస్ఎన్ఈడబ్ల్యూ.సిసిజి. జిఓవి. ఇన్) ఇప్పటి వరకు అనగా ది.09-04-2025 నాటికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో (14310) మంది దరఖాస్తులు మాత్రమే ఆన్లైన్ చేసుకున్నరన్నారు. దరఖాస్తు దారులు 21 సంల నుండి 55 సం వరకు నాన్ అగ్రికల్చర్ వారికి, 21 సం నుండి 60 సం వరకు వ్యవసాయ సంబంధిత అలైడ్ సెక్టర్ వారికి వర్తిస్తుందన్నారు. అభ్యర్థులు ఆదాయ ధృవీకరణ పత్రం లేదా రేషన్ కార్డుతో దరఖాస్తు చేయవచ్చునని సొంత వ్యాపారం, చిరు వ్యాపారం, వ్యవసాయయ ఆధారిత పరిశ్రమలు, గేదెలు, వేపల పెంపకం, కోళ్ళు, మైనర్ ఇరిగేషన్ పెట్టి లబ్ధిపొందె అవకాశం ఉన్నదన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోలేనివారు ఆఫ్లైన్లో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయములో ప్రజాపాలన డస్క్ నందు దరఖాస్తు ఫారం పూర్తి చేసి వారికి ఇచ్చి రశీదు తీసుకొవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం 2016 తర్వాత మీ సేవా కేంద్రాలలో జారీ చేయబడిన కుల ధృవపత్రం కలిగిన అభ్యర్థులంతా అర్హులని, కులవృత్తుల పరంగా దరఖాస్తు చేసుకోవాలని, (19) ఫేడరేషన్లలో కూడా దరఖాస్తు చేసుకొవచ్చున్నారు. గత (05) సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నుండి ఏటువంటి లబ్ది పొంది ఉండకూడదన్నారు. ఒక రేషన్ కార్డులో ఒకరికే మంజూరి అవుతుందని ప్రజాపాలన హెల్ప్ డెస్క్ మీ యొక్క (ఓఫ్లైన్ అప్లికేషన్) దరఖాస్తు సమర్పించినచో వారు ఆన్లైన్ చేసి రశీదు ఇవ్వనైనది కావున సంబంధిత కార్యాలయాలను సంప్రదించలని ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల .14 చివరి తేది అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం గురించి బి.సి. కుల సంఘాల ఆధ్యక్ష, కార్యదర్శులకు రాజీవ్ యువ వికాసం పథకమును గురించి అవగహన కార్యాక్రమంలో తెలియజేసినారన్నారు. ఈ కార్యాక్రమములో కాపర్తి వెంకటాచారి, అందెం గంగరాజు,దుడల శ్రీనివాస్, శ్రీ బండి రాజుగౌడ్, అనిసెట్టి బిక్షపతి, గుండి కృష్ణ, మిట్టపల్లి సాంబయ్య , మీనాక్షి, తిరుమల, భూపతి శ్రీనివాస్, బి. సాంబయ్య, ఎం. శ్రీనివాస్, కొదుమూరు సత్యనారాయణ, బాడిశ శంకర్ రావు, బాడిశ ప్రవీణ్ పాల్గొన్నారు.

# సీడ్ మొక్కజొన్న తిని దుక్కిటేద్దు మృతి

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని కరివారిగూడెం గ్రామానికి చెందిన భూక్యా తిరపతయ్య కు చెందిన దుక్కిటేద్దు సీడ్ మొక్కజొన్న కంకులు తిని మృతి చెందింది.మంగళవారం సాయంత్రం మొక్కజొన్న చేలో మేతకు వెళ్లిన ఎద్దు అనంతరం నీరసంగా కనిపించిందని రైతు తెలిపాడు.బుధవారం దుక్కిటేద్దు మృత్యువాత పడిందని రైతు బోరున విలపించాడు.మేల్ ఫిమేల్ మొక్కజొన్న కంకులు తినడం వల్లే తన ఎద్దు చనిపోయిందనీ,మృత్యువాత పడ్డ ఎద్దు విలువ సుమారు రూ 60 వేల వరకు ఉంటుందని తెలుపుతూ రైతు తిరుపతయ్య కన్నీటి పర్యాంతమయ్యాడు.



# ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు పట్ల హర్షం

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మైనింగ్ ను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం 300 ఎకరాల్లో యూనివర్సిటీ ఏర్పాటుకు మంజూరు చేయడంలో విశేష కృషి చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడం హర్షనీయమన్నారు.రాష్ట్ర విద్యార్థులు ఇన్నాళ్లు ఎర్త్ సైన్సెస్ కోర్సు చదవాలంటే సెంట్రల్ యూనివర్సిటీలకు వెళ్లాల్సి వచ్చేదని, కొత్తగూడెంలోనే ఈ కోర్సులు అందుబాటులోకి రావడంతో విద్యార్థుల ఇక్కట్లు తీరనున్నాయన్నారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే రాష్ట్రంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ జిల్లాకు మంజూరు కావడంతో అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య,ఉపాధి అవకాశాలు లభించనున్నాయని,వేల సంఖ్యలో యువ శాస్త్రవేత్తలు ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ అడ్మిషన్లతో జిల్లాకు జాతీయస్థాయిలో పేరు రాబోతుందని విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తుతో పాటు కొత్తగూడెం ప్రాంతం కూడా ఇంకా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తుమ్మల గారు భవిష్యత్తులో కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇదే విధంగా పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,రాయరాకుల శివ శంకర్,పూణెం మురళి తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ఉపాధ్యాయులు శేషయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు బీరువా వితరణ

**అందచేసిన ఉపాధ్యాయుని కుమార్తె జ్యోతి**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలం పాపకొల్లు గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో గతంలొ విధులు నిర్వహించన దివంగత ఉపాధ్యాయులు శేషయ్య జ్ఞాపకార్థం పాఠశాలకు ఆయన కుమార్తె బి జ్యోతి బీరువాను అందచేసారు.5 వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ అనంతరం కార్యక్రమం పాఠశాల పూర్వ విద్యార్థిని అయిన బి జ్యోతి(ఉపాధ్యాయురాలు)తండ్రి జ్ఞాపకార్థం బీరువాను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో రామిశెట్టి రాంబాబు,బండ్ల మధుసూదన్ రావు, ఏదులాపురం గోపాలరావు, ధారావత్ నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, ప్రకాష్, అమృనాయక్, నవీన్ రాథోడ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మీరాసాహెబ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ స్కీమ్‌లో దివ్యంగులకు 5శాతం రాయితీ

**జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** రాజీవ్ యువ వికాస్ స్కీమ్ లో దివ్యంగులకు 5శాతం రాయితీ. (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇబీసీ/ఇడబ్ల్యూస్) సంక్షేమ శాఖల ద్వారా 5 శాతం రిజర్వేషన్ తప్పనిసరిగా యూనిట్లు మంజూరు చేస్తారని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జే.ఎం. స్వర్ణలత లెనినా అన్నారు. దివ్యాంగులు క్రితంలో దివ్యాంగుల సంక్షేమ శాఖలో దరఖాస్తు చేసిన వారు కుడా రాజీవ్ యువ వికాసం స్కీం నందు దివ్యాంగులు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇబీసీ/ఇడబ్ల్యూస్) కేటగిరికి చెందిన వారు ఆ కేటగిరిలో పూర్తి సబ్సిడీ నాన్ బ్యాంకింగ్ (రూ: 50,వేలు ), బ్యాంకింగ్ యూనిట్ బ్యాంకు లింకేజ్ రూ 1 లక్ష నుండి రూ 4 లక్షల వరకు గల యూనిట్లకు అర్హులైన దివ్యాంగులు వ్యవసాయేతర యూనిట్లకు 21 నుండి 55 సంవత్సరాల వయస్సు, వ్యవసాయ యూనిట్లకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నవారు ఆన్ లైన్ వెబ్ సైట్ టిజిఓబిఎంఎంఎస్ఎన్ఈడబ్ల్యూ.సిసిజి. జిఓవి. ఇన్ నందు ఈ నెల 14 లోగా దరఖాస్తు చేసుకోని దరఖాస్తుతో పాటు సంబంధిత ధృవీకర్షణ పత్రాలతో మండల పరిషత్ కార్యాలయం, మునిసిపల్ కార్యాలయం నందు అందజేయగలరు. దరఖాస్తు చేసుకున్న వారి నుండి సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపికయిన అభ్యర్థులకు సబ్సిడీ మంజూరు చేస్తారని ఆమె తెలియజేశారు.

# వంటగ్యాస్ ధరల పెంపుపై నిరసన తెలిపిన సిపిఎం పార్టీ శ్రేణులు




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) :** పేద మధ్య తరగతి ప్రజలపై భారం వేయొద్దని వంట గ్యాస్ ధరల పెంపుపై సిపిఎం పార్టీ శ్రేణులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని గ్యాస్ తో పాటు పెట్రోల్, డీజీల్ ధరలు కూడా పేద, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారాయని ధరల పట్ల కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శివర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు లు అన్నారు. ధరల పెరుగుదలను నిరసిస్తూ ఇల్లందు మహబాద్ ప్రధాన రహదారిలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలెండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్రములో ఉన్న బీజేపీ ప్రభుత్వం పంటగ్యాస్ సిలెండర్ పై 50రూపాయలు పెంచడం దారుణం అని దీనివల్ల ఉజ్వల పథకం లబ్దిదారులు, సాధారణ వినియోగదారులతో పాటు, మహాలక్ష్మి స్కీం అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని అన్నారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని, దీనికోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకరావాలని కోరారు.నిత్యావసర సరుకుల ధరలపై నియంత్రణ తెస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, అన్ని రకాల సరుకులు, వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతో పాటు, సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందని, కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు రాయితీలిస్తూ,రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 100 కోట్ల భారం మోపుతున్నదని,పెంచిన వంటగ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజలందరూ ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తూ పాలకులపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమం లో సిపిఎం నాయకులు వజ్జ సురేష్,వీరభద్రం, వెంకన్న, సంతోష, కోటమ్మ, నీలారాణి, పాషా, నర్సయ్య,కౌసల్య,మంగ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి

## సి అండ్ ఎండి కి కాంట్రాక్టు కార్మిక సంఘాల జే.ఏ.సీ విజ్ఞప్తి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని సింగరేణి సి, ఎం.డి ఎన్ బలరాం నాయక్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె. ఎ. సి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీజెఎస్ నాయకులు, ఎంఎల్ సి కోదండరాం,కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ల సహకారంతో వారి సమక్షంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి,ఎం. డి ఎన్ బలరాం నాయక్‌ని జెఎసి ప్రతినిధిబృందం కలిసి వినతి పత్రం అందజేసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, ఇతర సమస్యలపై చర్చించింది. ఈ సందర్భంగా కోదండరాం, జనక్ ప్రసాదు మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని అన్యాయాన్ని సరిచేయాలని వారి వేతనాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు. వైద్య సదుపాయం సెలవులు , క్యాంటిన్, తదితర చట్టబద్ద సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సి ఎం. డి ని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్టిపిసి , ఐటిసి లతో సహా అనేక ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో జి.ఒ లకు అదనంగా రూ 3 వేల నుండి రూ 5 వేలవరకు వేతనాలను చెల్లిస్తున్నారని , కోల్ ఇండియాలో కూడా జి. ఒ కు అదనంగా రోజుకు రూ 724 లు చెల్లిస్తున్నారని కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో సింగరేణి సానుకూలంగా ఉన్నందున సింగరేణిలో కూడా జి. ఒ కి అదనంగా వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సి ఎండీ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులు శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రస్తుతం జి. ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని అన్నారు. ఇ.ఎస్.ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని , క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జి.ఒ కి అదనంగా వేతనాలు చెల్లించె విషయమై అధ్యయనం చేయించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారు. సి ఎండీ ని కలిసిన వారిలో సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ప్రతినిధి బృందంలో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రసూరి శంకర్, సింగరేణి ప్రగతిశీల కాంట్రాక్ట్ కార్మిక సంఘం (టి యు సి ఐ) రాష్ట్ర నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, టిజెఎస్ నాయకులు వి.బాబు, మల్లెల రామనాథం తదితరులు ఉన్నారు.

# బ్రహ్మాచారి అనుమానాస్పద మరణం..?

## కుటుంబ తగాదాలా? వివాహేతర సంబంధమా?

## సహజ మరణం కాదు హత్య అంటున్న బంధువులు

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** సారపాక గ్రామపంచాయతీ పరిధిలో కండక్టర్ కాలనీ సమీపంలో నివాసం ఉన్నటువంటి బంగారు బ్రహ్మాచారి గత రాత్రి గాంధీ నగర్ సాయిబాబా గుడి సమీపంలో ఒక ఇంటిలో మృత చెంది ఉండటం... అతని మరణానికి గల కారణాలపై బంధువులలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే కండక్టర్ కాలనీలో నివాసం ఉంటున్న బ్రహ్మాచారి కార్పెంటర్ వృత్తి చేసుకుంటూ గత 30 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలోని నివాసముంటున్నాడు. అతనికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు. మంగళవారం ఉదయం నుండి రాత్రి 10 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో సమీప బంధువులను ఆచూకీ కోసం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కనిపించకపోవడంతో మంగళవారం రాత్రి సుమారు పది గంటలకు కారులో కొడుకు, అతని భార్య కలిసి బ్రహ్మాచారి తల్లి సావిత్రమ్మ, అతని సోదరీమణులు మొండికుంట మల్లెలమడుగు గ్రామాలలో నివాసముంటున్న వారి వద్దకు చేరుకొని తన కుమారుడు ఉదయం నుంచి కనిపించడం లేదని విషయం చెప్పి తన తల్లిని తీసుకొని సారపాక బయలుదేరారు.

### గాంధీనగర్ లో ఒక ఇంటిలో అతని మృతదేహం లభ్యం

బ్రహ్మాచారికి గాంధీనగర్ ప్రాంతంలో ఒక మహిళతో వివాహేతర సంబంధం కొనసాగుతున్నాడని ఆమె భద్రాచలం ఒక హోటల్లో దినసరి కూలీగా పనిచేస్తుంటుందని ఆమె ఉదయం 10 గంటలకు భద్రాచలం వెళ్లి రాత్రి 10, 11 గంటలకు సమయంలో తిరిగి ఇంటికి వచ్చేదని సమాచారం. ఆ సమయంలో ఇంటి తాళం తీసి ఉండడంతో తలుపు తట్టిన ఎవరు స్పందించ పోవడంతో పక్కవారిని పిలిపించి తలుపులను బద్దలు కొట్టి చూడగా ఇంటిలో బ్రహ్మాచారి మృతదేహం కనిపించడంతో స్థానికుల ద్వారా పోలీస్ వారికి సమాచారం అందించారు. వెంటనే ఆచూకీని తెలుసుకొని





వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. అదే రాత్రి అతని మృతదేహాన్ని భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో గల మార్చురీకి తరలించారు.

### తన సోదరుడు మృతి అనుమానస్పదమే హత్య అంటున్న బంధువులు

అర్ధరాత్రి బ్రహ్మాచారి ఒక ఇంటిలో అకస్మిక మరణం జరగడం వెనక బలమైన కారణం ఉంటుందని, అర్ధరాత్రి సమయంలో అతను చనిపోతే వెంటనే మార్చురీకి ఎందుకు తరలించారు అని, అది సహజ మరణం కాదని, కుటుంబ కలహాల, లేక వివాహేతర సంబంధం వల్ల అతనిని హత్య చేశారని బంధువులు ఆరోపిస్తున్నారు. అతని మెడ కింద గాయం ఉండటంతో పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ అధికారులు కుటుంబ సభ్యులు ఇచ్చినటువంటి ఫిర్యాదుని పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి మరణానికి గల కారణాలు తెలియజేయాలని బంధువులు ఆరోపిస్తున్నారు. ఎస్సై రాజేష్ ని వివరణ కోరగా....పోస్టుమార్టం అనంతరం డాక్టర్ నివేదిక ప్రకారం తెలియజేసిన సమాచారం ద్వారా అతనికి హై హై బిపి, ఉండటం వలన అతను కింద పడిపోవడంతో తలకు బలమైన గాయం అవ్వడంతో ఆయన మృతి చెందినట్లు తెలియజేశారు.

# మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో జరిగే సదస్సులను జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రికల ఆవిష్కరణ



**ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)–** మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే సదస్సులను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గోడ పత్రికలను ఆవిష్కరించారు.అఖిల భారత రైతు – కూలీ సంఘం (ఎఐకెఎంఎస్), ఆలిండియా కేత్ మల్దూర్, కిసాన్ సభ (ఎఐకెఎంకెఎస్) ల ఆధ్వర్యంలో దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వ దాడులు, హత్యాకాండను తక్షణమే ఆపాలని, అడవులను, అటవీ ఖనిజ సంపదలను బడా కార్పోరేట్లకు కట్టబెట్టడాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండలపైన సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, 1/70, పెసా, అటవీ హక్కుల చట్టం 2006ను అమలు కై పోరాడాలని, ఆదివాసీల భూమి హక్కును, జీవించే హక్కును, ప్రశ్నించే హక్కును, పోరాడే హక్కును కాలరాయడాన్ని ప్రతిఘటించుదాం అంటూ పిలుపునిస్తూ ఏప్రిల్ 20 న మహబూబాబాద్ జిల్లాలో, 25 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే సదస్సులను విజయవంతం చేయాలని ఐ.ఎఫ్.టి.యూ జిల్లా కార్యదర్శి బి రాంసింగ్ అన్నారు.దేశంలోకి మూడోసారి అధికారంలోకి వచ్చిన మతోన్మాద మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, దేశ సహజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగించేందుకు మధ్య భారత దేశంలో ఆదివాసీలపై యుద్ధాన్ని ప్రకటిస్తుంది. ఇప్పటికే ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసింది. 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లు గా మార్చి కార్మిక హక్కులను హరించినారు. కార్పొరేటర్ శక్తులకు లాభదాయకంగా వ్యవసాయ చట్టాలను మార్చుకున్నారు. ఈ క్రమంలోనే సహజ వనరుల అనుసంధానమైన చట్టాల సవరింపుకు పూనుకుంటూ దేశంలో అప్రతీత సైనిక చర్యలకు పునుకుంటున్నారు. మణిపూర్ లో జాతుల సమస్య మారణ హోమంగా కొనసాగుతుంటే నేటికీ చోద్యం చూస్తున్నారు. ఇలాంటి తదితర ప్రజా వ్యతిరేక చర్యలపై, ప్రజల సమస్యల పరిష్కారం కై హక్కుల పరిరక్షణకై ఉద్యమించాలని ప్రతిఘటించాలని కోరుతూ జరిగే జిల్లాల సదస్సులను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యూ జిల్లా నాయకులు ఎల్ రవి, బి ఎన్ కాంతారావు, నాయకుడు రాజయ్య, పి.వై.ఎల్ నాయకుడు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సంఘం శ్రీనన్న సేవలు మరువలేం

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ పదవి విరమణ పొందడం అభినందనీయమని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆయన పదవి వీరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు పోలీస్ సంఘం శ్రీనన్నగా పేరు పొందిన సూరిశెట్టి శ్రీనివాస్ ప్రజలకు, పోలీసుశాఖకు అందించిన సేవలను కొనియాడారు. పదవి



విరమణ అనంతరం కూడ ఆయన సేవలు ఇలానే అందిస్తు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొత్తగూడెం పట్టణ ఓబీసీ అధ్యక్షులు జయప్రకాష్, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులతో జిల్లా, మండలాల అభివృద్ధి ప్రణాళిక






### 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాదించాలి- కలెక్టర్ జితేష్ ఎ. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** 15 వ ఆర్థిక సంఘం నిధులతో జిల్లా, మండల అభివృద్ధి ప్రణాళిక 2025-26 (సబ్ కి యోజన సట్ కి వికాస్ ) సంవత్సరమునకు విధి విధానముల పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని జిల్లా స్థాయి అధికారులు, మండల ప్రజాపరిషత్ స్పెషల్ అధికారులు , మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులతో బుధవారం పాల్వంచ ఐ. డి.ఒ. సి లో జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ ఎ. పాటిల్ అధ్యక్షతన కార్యాచరణ సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో మంచినీరు, పరిశుభ్రత-పారిశుద్ధ్యం, పేదరిక నిర్మూలన, ఆకలి నిర్మూలన, పోషికాహారం, సుస్థిర వ్యవసాయం, సుస్థిర నీటి యాజమాన్య పద్ధతుల వంటి అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ15వ ఆర్థిక సంఘం నిధులతో జిల్లా, మండలాల కేటాయింపుల వారీగా ప్రణాళికలు తయారుచేయవలెనని తెలిపారు. ఈ స్కిమ్ 100 శాతం నిధులలో, 30 శాతం నిధులతో ఇప్పటివరకు పైప్ లైన్ సౌకర్యము అందని ప్రాంతాలకు, మంచినిటి సౌకర్యము కవర్ కాని కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వటం అదేవిదంగా 30 శాతం నిధులతో పారిశుద్ధ్యం పనులలో భాగముగా కమ్యూనిటి ఇంకుడు గుంటలు, గృహ ఇంకుడు గుంటలు, నాడెపు కంపోస్ట్ పిట్ లకు ప్రాదాన్యత ఇవ్వాలని తెల్పారు. 30 శాతం నిధులలో ప్రాధాన్యతా పనుల క్రింద చేపల చెరువుల ఏర్పాటు, పుట్టగొడుగుల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, ఇటుకల తయారీ చేయు యంత్రాల కొనుగోలుకు ప్రాదాన్యత ఇవ్వడం, పేదరిక నిర్మూలన, ఆకలి నిర్మూలన మెరుగైన పోషక ఆహారం అందించడం, స్తిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, అందరికి నీరు, పారిశుద్ధ్య లభ్యత, స్తిరమైన నిర్వహణను నిర్ధారించే పనులను గుర్తించి ప్రణాళిక తయారు చేయవలసినదిగా తెలుపుతూ, ఈ స్కీమ్ ద్వారా 2030 సంవత్సరమునాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాదించాలని తెల్పారు. వేసవి కాలము మొదలయినందున ప్రజలకు ఎక్కడా మంచి నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని, అందుకు గాను ప్రత్యేక దృష్టి తో ముందస్తుగా అన్ని రకాల ఏర్పాట్లు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ సోర్స్ ను బాగా ఉపయోగించుకోవాలని, ఎక్కువ శాతం నిధులను మంచి నీరు సంబందించిన వాటికి మాత్రమే ఉపయోగించాలని తెల్పారు. పనుల ఎంపికలో విధి విధానాలు పాటించాలని, నిధుల నిర్వహణలో ఎటువంటి జాప్యము, దుర్వినియోగము జరగకుండా ప్రజలకు ఉపయోగమైన పనులను మాత్రమే గుర్తించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశములో అడిషనల్ కలెక్టర్ యం. విద్యాచందన, జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి. చంద్రమౌళి, జిల్లా సంబందిత జిల్లా అధికారులు, మండల ప్రజాపరిషత్ ప్రత్యేక అధికారులు, మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ విజేతలకు సర్టిఫికెట్లు అందజేత





### ప్రోత్సహించిన ఉపాధ్యాయులు అభినందనీయులు

### ముగ్గురు విజేతలకు రు 2వేలు నగదు అందజేత

### సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ శ్రీనివాస్

**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** గత జనవరి నెలలో జరిగిన మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ స్థానిక పోస్ట్ బుధవారం ఆఫీస్ సెంటర్లో గల సింగరేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విజేతలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో నిర్వహించిన మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో సింగరేణి పాఠశాలలకు చెందిన 114 మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో 20 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనపర్తి గోల్డ్ మెడల్ సాధించడం హర్ష నియమన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గోల్డ్ మెడల్స్ తో పాటు అచీవ్మెంట్ సర్టిఫికెట్ సాధించారన్నారు. అలాగే ముగ్గురు విద్యార్థులు ఒక్కొక్కరు రూ 2000లు చొప్పున క్యాష్ అవార్డులు అందించడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డుల ప్రధానోత్సవం ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ కే. సునీల్ కుమార్ విచ్చేసి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ సాయి సుజాత, సింగరేణి పాఠశాలల ఒలంపియాడ్ చీఫ్ కోఆర్డినేటర్ డి ఫుల్ సింగ్, స్థానిక సింగరేణి పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు, ఇతరు ఉపాధ్యాయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్షిప్‌కు గడువు పెంపు

### మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'ప్రధాన మంత్రి ఇంటర్న్షిప్' పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీ ని ఈ నెల 15 వరకు పొడిగించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్న్షిప్ కు ఎన్నికైన యువకులకు స్టైపెండ్ కింద ముందుగా రూ 6000లు అనంతరం ప్రతి నెల రూ 5000 చొప్పున స్టైఫండ్ కేంద్రం ప్రభుత్వం అందిస్తుందన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీచదివిన వారికి అవకాశం కలగనుందని, 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగి సంవత్సర ఆదాయం 8లక్షలు లోపు ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. దేశంలోని 500 ప్రసిద్ధ కంపెనీలు ఈ యొక్క ఇంటర్న్షిప్ అందించడంలో భాగ స్వాములుగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రెండవ దశలో 5,357 మందికి ఇంటర్న్ షిప్ కు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల యువకులు తమ ఆధార్ కార్డ్ లింక్ అయి ఉన్న ఫోన్ నంబరు తో ఈ నెల 15 లోపు తమ వివరాలను వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటర్న్షిప్ కు ఎన్నికైన యువకులకు జిల్లా లోని తాము నివసిస్తున్న ప్రాంతంలోనే ఒక సంవత్సరం పాటు అవకాశం కల్పిస్తారని అన్నారు. కావున ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్. ఐ. డి. రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్సై.జి. రమణారెడ్డి వాహన తనిఖీ చేయుచుండగా నలుగురు వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగినట్టు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నలుగురికి జరిమానా విధించారు.

# సేవాలాల్ బంజారా సంఘం నిరాహార దీక్ష విజయవంతం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో నిరాహార దీక్ష కార్యక్రమం విజయవంతం అయిందని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ తెలిపారు. బుధవారం సేవాలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ లంబాడ ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరుతూ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిరాహార దీక్షచేపట్టామన్నారు. ఎమ్మెల్యేలను మంత్రివర్గంలో తీసుకోకపోతే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని లంబాడి సామాజిక వర్గం బహిష్కరిస్తుందని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థ సైనికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పనిచేస్తామని, కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమనన్నారు. ఈ రిలే నిరాహార దీక్షతో కాంగ్రెస్ పార్టీ పునారాలోచన చేసుకొని లంబాడ సామాజిక వర్గాన్ని మంత్రివర్గంలో తీసుకోవాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని , గాంధీభవన్ ముట్టడిస్తామమన్నారు. ఈ ఒక్కరోజు ధర్నా నిరాహార దీక్ష కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్, సుజాతనగర్ మండల అధ్యక్షుడు బాలాజీ నాయక్, పాల్గొన్నారు.

# చిరంగీ శ్రీను సేవలు మరో లేనివి- వనమా



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీస్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడిగా, ఎస్బిఐ ఎస్సై42 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన చిరంగీ శ్రీను సేవలు మరో లేనివని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చిరంగీ శ్రీను పదవీ విరమణ సభలో వనమా వెంకటేశ్వర రావు పాల్గొని శ్రీనివాస్ దంపతుల ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. పోలీస్ విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురు మన్ననలను పొంది పదవి విరమణ చేసిన పోలీస్ శాఖలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. అనంతరం చిరంగి శ్రీనివాస్ దంపతులను తాజ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, సీనియర్ తాజా మాజీ35వార్డు కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల చైర్మన్ దిండిగాల రాజేందర్, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, సుంకు సత్యనారాయణ,కందుకూరి గణేష్, సైడ్ల రాజు,మేకల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేగా కాంతారావు జన్మదిన వేడుకలు




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజు వేడుకలను కొత్తగూడెం లోని తెలంగాణ భవన్ లో మాజీ తాజా మునిసిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మొక్కల నాటి కేక్ కటింగ్ చేసి రేగాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతం సీత లక్ష్మి మాట్లాడుతూ భద్రాద్రి సీత రామ చంద్ర స్వామి, వారి ఆశీస్సులు లతో, నిండు, నూరేళ్ళ, ఆయురారోగ్య లతో, జీవించాలని, రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, జయరాజు ఎండీ ఖాజా బక్ష్, హుస్సేన్, అశోక్, సుందర్ పాసి, బాబు జానీ, పూర్ణ, రాచపల్లి శ్రీనివాస్ లచ్చిరాం, వాసుకి సంధ్య ఖతిజ సుల్తానా శైలజ కళావతి మాధవి నవత తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న బి ఆర్ఎస్ కార్యకర్తలు సమావేశం జయప్రదం చేయండి

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వర్ రావు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 27న వరంగల్ లో జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ, రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఈ నెల గురువారం జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేససా న్నీ జయప్రదం చేయాలని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. ఈ క్రమంలోని కొత్తగూడెం నియోజకవర్గ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తలు సమావేశం కొత్తగూడెంలోని జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం నందు ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలోరాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, పాల్గొంటారని పేర్కొన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తప్పక హాజరు కావలసిందిగా పిలుపునిచ్చారు.

## బూత్‌స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని - నరేంద్రబాబు



**లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)-** బూత్ స్థాయి నుంచి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కొత్తగూడెం అసెంబ్లీ కన్వీనర్ నాగేంద్రబాబు అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ నిర్వహించిన క్రియాశీలక సభ్యుల సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సంస్థాగతంగా బలంగా ఉన్నప్పుడే ఎన్నికలలో ఆశించిన ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. ఈసారి స్థానిక ఎలక్షన్లో 31 పంచాయతీల గాను 31 పంచాయతీలు అభ్యర్థులను నిలబెట్టి అధిక పంచాయతీల కైవసం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవీందర్. జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శులు శివాజీ, రావుల రాము, గోవిందా చారి,కవిత, కళ, రాజేష్. సుధాకర్, అరుణ, రమాదేవి, రఘు, సాంబయ్య, మౌనిత్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా కాంతారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ నాయకులు మునీర్



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజు సందర్భంగా మైనారిటీ నాయకులు మునీర్ బుధవారం రేగా స్వగృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి రేగా కాంతారావుకు శుభాకాంక్షలు తెలియజేయజేశారు. నిండు, నూరేళ్ళు, ఆయురారోగ్యలతో, జీవించాలని, రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# ఘనంగా రాములోరి వసంతోత్సవం



### గ్రామ పురవీధుల్లో రాములవారి ఊరేగింపు

### వసంతాలు చల్లుకుంటూ యువత కేరింతలు

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** శ్రీరామనవమి ఉత్సవాల లో భాగంగా ఐదవ రోజు వసంతోత్సవ కార్యక్రమం బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శ్రీ సీతారామచంద్రమూర్తులను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసి ఆళ్లపల్లి పురవీధులలో డప్పు వాయిద్యాలు మహిళల కోలాట నృత్యాలతో ఊరేగిస్తూ వసంతాలు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఆళ్లపల్లి మండల కేంద్రంలోని రామాలయంలో ప్రతి ఏటా ఐదు రోజులు జరిపే ఉత్సవాలు వసంతోత్సవంతో ముగుస్తాయి శ్రీరామ నవమి ముందు రోజు ఎదుర్కొల్లు రెండవ రోజు కళ్యాణ మహోత్సవం మూడవరోజు దొంగల దోపిడీ కార్యక్రమం నాలుగవ రోజు నాగవల్లి కార్యక్రమం 5వ రోజు వసంతోత్సవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి యొక్క ఉత్సవాలను గ్రామస్తులు అందించిన చందాలతో నిర్వహిస్తారు. దీని ద్వారా గ్రామస్తులు సాక్షాత్ భగవంతుడి కళ్యాణం నిర్వహించే అదృష్టం కలిగిందని భావిస్తుంటారు. కళ్యాణం జరిగిన 16వ రోజున మళ్లీ స్వామివారికి



భక్తుల సందర్శనార్థం మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమాలను తిలకించేందుకు ఆళ్ల పల్లి మండలం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి కూడా భక్తులు తరలివస్తారు. ఈసారి జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలలో కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కోలాట నృత్యం నేర్చుకునేందుకు మహిళలు ఎంతో విలువైన సమయాన్ని పక్కనపెట్టి ప్రతిరోజు ఆలయానికి విచ్చేసి కోలాటం నేర్చుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ కోలాట బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్‌లో ఈద్ మిలాప్ కార్యక్రమం





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో బుధవారం ఈద్ మిలాప్ కార్యక్రమం వర్క్ షాప్,హెచ్.ఓ.డి, టీ.శ్రీకాంత్ అధ్యక్షతన వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీ.జీ.ఎం పర్సనల్ శివకేశవరావు, ఐ.ఈ.డి, హెచ్ ఓ డి యోహన్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జమాతే ఇస్లాం హింద్ రామవరం, రుద్రంపూర్, అధ్యక్షులు అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సలాం (విజయవాడ) వర్క్ షాప్ ఇంజనీర్స్ బి.శంకర్, టి అనిల్, ఏ ఉపేందర్ బాబు, ఎం మురళి డి.వై,పీ.ఎం, పర్సనల్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాష, బి ఎం ఎస్ కార్యదర్శి ఎస్. రామచంద్ర రావు, పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ పవిత్ర దైవ గ్రంథం ఖురాన్ రంజాన్ మాసంలో అవతరించిందని రంజాన్ మాసంలోనే రంజాన్ కు మరో పేరు ఈదుల్ ఫితర్ అని పిలవడం జరుగుతుందన్నారు. ఈ నెల మాసంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో నెల రోజులపాటు ఉపవాసాలు ఉంటూ, ఫిత్రా, జకాత్, పేదవారికి దానధర్మాలు చేయడం జరుగుతూ ఉంటుందని, క్రమశిక్షణ దాతృతం, ధార్మిక చింతనలే ఈ రంజాన్ ప్రత్యేకత అన్నారు. ఏరియా వర్క్ షాప్ నందు హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సోదరుల కలయికతో ఉద్యోగులందరూ కలిసి మత భేదాలు లేకుండా దసరా, రంజాన్, క్రిస్టమస్, పండుగలను భారీ ఎత్తున సంబరాలతో నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఈద్ ముబారక్ (ఈద్ మిలాప్) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ వై రవి, బి. వెంకట్ రామ్, భానుచందర్, రోషన్, పి కృష్ణ, యాకుబుద్దీన్,ఆఫీస్ సూపెరడెంట్ సూర్య ప్రభ, జూనియర్ అసిస్టెంట్ జాన్ కేనేడీ, నాయకులు ఎం అశోక్, సంఘవిర ఐమంత్స్, జయరాజ్, ముస్లిం సోదరులు ఖాజా పాషా, అలీ బేగ్, ఆధార్, బాబర్ పాషా, గౌస్ మమ్మద్, అస్గర్ అలీ, రియాజ్, ముజాహిద్, రహీం, కరీం, హనీఫ్, అల్తాఫ్, సముద్రాల శ్రీనివాస్, బాబుద్దీన్, బి గోపాల్, ప్రభాకర్, సామెల్ సుధాకర్, వెంకటస్వామి, సత్యనారాయణ, కిషన్, మోహన్, ప్రవీణ్, మహేష్, కె.వి రావు, టిఆర్ఎస్ రాజు,కొప్పుల కుమార్, కిరణ్, హరీష్, కరుణాకర్, దుర్గ,రాజయ్య, సుందర్ రాజ్, కట్ట నరసింహారావు, నరేష్, రమేష్, రామకృష్ణ, ఇస్మాయిల్, ప్రవీణ్, సేవాగ్, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పనివేళలో మార్పులు చేసిన యాజమాన్యం

### కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణిలో సివిక్, సివిల్ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర ఎండల నేపథ్యంలో పనివేళలో మార్పులు చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ విజ్ఞప్తి మేరకు బుదవారం నుండి మార్పులు చేశారని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నారని అందుకు ఏఐటీయూసీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టుగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ -ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్లు తెలిపారు.బుదవారం కార్పొరేట్ లోని వాటర్ సప్లై బర్మా క్యాంపు, హాస్పటల్ ఏరియా, బంగ్లోస్ పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని నాయకులు మాట్లాడుతూ వేసవి ఎండలు మండుతున్న నేపధ్యంలో పనివేళలో మార్పులు చేయడం కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపష మనం కలుగుతుందని తెలిపారు.వడదెబ్బకు గురికాకుండా పూర్తిస్థాయిలో రక్షణ చర్యలను చేపట్టాలని కోరారు.సింగరేణి ఫారెస్ట్ విభాగంలో పనిచేస్తున్న నర్సరీ,గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు కూడా పనివేళలో మార్పులను తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు విజయకృష్ణ, వినోద్ ,వెంకటస్వామి, రమణ,బాలాజీ,లక్ష్మి, అప్పారావు,భాస్కర్, విక్రం, గణేష్,రంజిత్, కృష్ణమూర్తి, రాజు,చుక్కయ్య,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత!

**-ఆడపిల్లలు జన్మించటం అదృష్టంగా భావించాలి**

**- మగ పిల్లలతో సమానంగా పెంచాలి**

**- మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్**



**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కామేపల్లి లో పండుగ వాతావరణం లో మా ఇంటి మణిదీపం కార్యక్ర మం ను బుధవారం నిర్వహిం చారు.జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఘనంగా మా ఇంటి మణిదీపం కార్య క్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆడపిల్లలకు జన్మనిచ్చి న కేశగాని ఉదయ్ - కల్పన దంపతులను శాలువా కప్పి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సిహె చ్ సుధాకర్, ఎంపీడీవో జి.ర వీందర్,డాక్టర్ జి.శిరీష, ఐసిడి ఎస్ కామేపల్లి సర్కిల్ సూప ర్వైజర్ పారుపల్లి లక్ష్మి సత్క రించారు.స్వీట్ బాక్స్, ప్రశంస పత్రం అందజేశారు.జన్మించిన ఆడబిడ్డలకు దుస్తులను సైతం అందజేశారు.ఆడపిల్లలను ప్ర తి తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా పెంచాలని,వారికి సమాన హక్కులు కల్పించాల ని కోరారు.ఆడపిల్లలను పుట్ట నిద్దాం,చద వనిద్దాం, ఎదగని ద్దాం అన్నారు.సమాజంలో ఆడపిల్లల అభివృద్ధి, సంక్షేమా నికి ప్రతి ఒక్కరూ పాటుపడాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి.లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, ఏఎన్ఎంలు రమణ, ఉష, అం గన్వాడీ టీచర్లు డి.వసంత, దుగ్గి పాపారాణి, పిడమర్తి ఉపేంద్రమ్మ,వై.జ్ఞానమ్మ, ఎస్. సత్యవతి,ఏ నిర్మల, లక్ష్మి, స్వరూప, మహిళలు,తల్లు లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మార్పు సివిల్ సర్వీసెస్ తో సాధ్యం......

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-10 మందికి సహాయం చేసినప్పుడే మన జీవితానికి సంతృప్తి లభిస్తుంది**

**-ధైర్యం, పట్టుదల ఉంటేనే సివిల్స్ వంటి పరీక్షలను నెగ్గగలం**

**-స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతోనే సాధ్యమవుతుందని, సివిల్ సర్వీసెస్ ద్వారా మరింత మెరుగ్గా సమాజం మార్పు సాధ్యం చేయవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అభిరామ్ ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ లో పని చేయాలనే ఆలోచనతో సివిల్స్ వంటి ఉన్నతమైన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత మన లక్ష్యాలు, ఆదర్శాలు, ఎవరి కోసం పనిచేయాలని ఈ ఫీల్డ్ ఎంచుకున్నాం వంటి అంశాలను మర్చిపోవద్దని తెలిపారు. మనం ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు ఇతరులు ఎదుర్కోకుండా సమాజంలో పది మందికి సహాయం చేసే అవకాశం పబ్లిక్ సర్వీస్ ఉద్యోగులకు అందుతుందని, ఏ రంగంలో లేని సంతృప్తి ఇక్కడ మనకు దొరుకుతుందని అన్నారు. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే మన మేధాశక్తి కన్నా పట్టుదల, ధైర్యం చాలా అవసరమని, ఒకసారి విఫలమైనప్పటికీ ధైర్యంగా మరోసారి ప్రయత్నించాలని కలెక్టర్ తెలిపారు. మన సొంత కారణాలు మాత్రమే మనం విఫలమైనప్పుడు మరోసారి ప్రయత్నించేందుకు అవసరమైన ధైర్యం అందిస్థాయి అని అన్నారు.సమాజంలో మనం కోరుకున్న మార్పు మనతో సాధ్యం అవుతుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కూడా పోరాడిన తర్వాత మాత్రమే సాధ్యమైందని అన్నారు. మనకు కావాల్సిన మార్పు చేతలతోనే సాధ్యమవుతుందని, మాటలతో సాధ్యం కాదని అన్నారు. మార్పు తీసుకుని వచ్చేందుకు సివిల్ సర్వీసెస్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు.సివిల్స్ సర్వీస్ లో పోస్టింగ్ వచ్చిన తర్వాత 10 మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తేనే మన జీవితానికి



ఒక సంతృప్తి లభిస్తుందని అన్నారు. 35 సంవత్సరాల పాటు మనకు జీవితంలో పని చేసే అవకాశం లభిస్తుందని, దీనిని బాగా వినియోగిస్తే మనం ఆశించిన లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు.

యవ్వనంలో ఉన్న శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. దేశానికి ధైర్యం, నిజాయితీ గల అధికారులు అవసరమని, ఇక్కడ విద్యార్థులంతా దేశానికి గొప్ప సేవలు చేసే అధికారులుగా పని చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం గ్రూప్ 1 పోటీ పరీక్షలో ర్యాంకర్లకు మెమంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అభిరామ్ ఐఎఎస్ అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ వి. అభిరామ్, డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రామనికి ముప్వ వితరణ



**కల్లూరు,ఏప్రిల్ 9(సూర్య న్యూస్ )**

ఏప్రిల్11శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదినం సందర్భంగా కల్లూరు పట్టణంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి టీజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయబాబుని ఆహ్వానించగా, అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ ద్వారా పదివేల రూపాయలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాసరావు, టెక్నో నాగిరెడ్డి,మోటామర్రి శ్రీనివాసరావు,షేక్ అఫ్రోజ్, మల్లాది బసవయ్య, సంగెపు గోపి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఓబి పై విద్యుత్ సౌకర్యం కొరకు ఎంపీ కి వినతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

బోనకల్ లోని ప్రధాన రైల్వే లైన్ పై సుమారు 13 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆర్ఓబి పై నేటికీ విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు లోనై ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి, మరెందరో క్షతగాత్రులైన సంఘటనలు వున్నాయి. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మధ్య సరిహద్దు ప్రాంతంలో బోనకల్లు లో నిర్మించిన ఆర్ఓబి పై నుండి నిత్యం భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో ఆర్ఓబి పై విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ ప్రాంత ప్రజలను, ప్రయాణికులను ప్రమాదాల బారి నుండి కాపాడే విధంగా ఆర్వో బ్రిడ్జిపై విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ బుధవారం ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుత ఆర్ఓబి పై ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంపీకి వినతిపత్రం అందించారు. ఎంపీ రఘురాం రెడ్డి సానుకూలంగా స్పందించి ఆరోబిపై విద్యుత్ సౌకర్యం కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# గావ్ ఛలో బస్తీ ఛలో విజయవంతం చేయండి...మేకల



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పై ఈ నెల 10,11,12 తేదీలలో గ్రామాలలో నిర్వహించే అవగాహన కార్యమలను విజయ వంతం చేయాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు మేకల నాగేం దర్ పిలుపునిచ్చారు.గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని బుదవారం ఏర్పాటు చేసారు. మండల ప్రధానకార్యదర్శి తుప్పతి నరేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకల నాగేందర్ పాల్గొని గావ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో ఏమి ప్రచారం చేయాలి,రాష్ట్ర ప్రభుత్వానికి అందించే కేంద్రప్రభుత్వ నిధులు తదితర అంశాలపై వివరిస్తూ కార్యకర్తలు చేయాల్సిన 6 కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారు నరేష్,నాయకులు కొల్లి సుధాకర్,సోమ ధరియసింగ్,గుగులోత్ కుమార్,నవీన్, వేణు,జనార్ధన్,అశోక్ పాల్గొన్నారు.

# ఆడ పిల్ల పుట్టటం వరం

**-జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవిబాబు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఆడ పిల్ల పుట్టటం వరంలాంటిదని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ కె.రవిబాబు పేర్కొన్నారు. మండలం లోని సుర్దేపల్లి లో ఆడ పిల్ల పుట్టిన ఇంటికి బుధవారం వెళ్లి చిన్నారి ని ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన కల్పిస్తే...అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య,ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామిరెడ్డి గుండెపోటుతో మృతి....

### -నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...



మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్ర సీతారామిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుమారుడు చంద్ర వీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా మండలంలో పనిచేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టుసింగారం గ్రామం వెళ్ళి సీతారామ్ రెడ్డి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్‌హఫీజుద్దీన్, పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, నెల్లూరి వీరభద్రం, చాట్ల పరుశురాం, ఆలేటి రాంబాబు, వాకా సుధారాణి, మునిగంటి రాములు, చాట్ల సత్యనారాయణ, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ సాయికిరణ్, గుండా బుచ్చిరెడ్డి, గుండా లింగారెడ్డి, శేషిరెడ్డి తదితరులు ఉన్నారు.

## పంచాయతీ వర్కర్స్ సమ్మె నోటీసు అందజేత

### -19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నాం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పంచాయతీ వర్కర్స్ ఎంపీడీఓ యం.యర్రయ్య కు బుధవారం సమ్మె నోటీసు ను అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రహిముతుల్లా మాట్లాడుతూ...ప్రభుత్వం పంచాయతీ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.తమ సమస్యల పట్ల ప్రభుత్వం తీరు మారకుంటే ఈ నెల 19 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు హెచ్చరించారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం వేతనాలు రూ.18, వేలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీటు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వాచేపల్లి అనిత,నాగరాజు,షేక్ సైదులు,వీరబాబు, పి.బాబు,చంద్రయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్కావెంజర్ లాల్బీకి ఆర్థిక సహాయం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల లో స్కావెంజర్ గా పని చేస్తున్న లాల్బీ ఇటీవల రోడ్డు ప్రమాదం కు గురైంది. ఈ మేరకు టీపీటీఎఫ్ కమిటి ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందించారు.స్థానిక పాఠశాలలో కమిటీ ప్రతినిధులు బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.15,500 నగదు ను మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు చేతుల మీదుగా అందించారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు,మండల ప్రధాన కార్యదర్శి రామారావు,గోవిందరావు, భాగ్యలక్ష్మి,బీనా, నాగేశ్వరరావు,వీరబాబు, సుజాత,పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు ఫణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల ఏప్రిల్ 27 వరంగల్‌లో జరుగు బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి మాజీ మంత్రి పువ్వాడ..

### -25 వసంతాల రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన పువ్వాడ..







ఖమ్మం సూర్య ప్రతినిధి

బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.మమత హాస్పిటల్ క్యాంపస్ అజయ్ కుమార్ ఇంటికి వద్ద ఖమ్మం నియోజకవర్గం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.కేసిఆర్ ఆదేశాలతో కేటీఆర్ ఆధ్వర్యంలో సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని మాజీ మంత్రి పువ్వాడ అన్నారు.రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలి వస్తారని మన ఖమ్మం నియోజకవర్గం నుండి 10000వేల మందిని తరలించి సభను జయప్రదం చేయాలని కోరారు.సభ అనంతరం ఆన్ లైన్ మెంబర్షిప్ కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు.మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ కేసీఆర్ 2000వ సంవత్సరంలో పిడికెడు మందితో పెట్టిన %=% పార్టీ 2025 నాటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని రజతోత్సవ వేడుకలు జరుపుకుంటున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీనేని అన్నారు.కేసీఆర్ 2000వ సంవత్సరంలో మొదలుపెట్టిన ఉద్యమం ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన చావునోట్లో తలపెట్టి 2014 తెలంగాణ సిద్ధించే వరకు పోరాడారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ప్రాజెక్టుల విషయంలో నిరుద్యోగుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగింది.తాగు నీరు కోసం ఎన్నో ఇబ్బంది పడ్డాము.2014లో తెలంగాణ ఏర్పడి తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాత సాగునీరు, తాగునీరు, 24గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్ దేనని అన్నార ం.మిషన్ భగీరథ పథకంలో తాగునీరు,మిషన్ కాకతీయ పథకంలో చెరువులను తవ్వించి తెలంగాణలో కొత్త ప్రాజెక్టులు కట్టి కట్టించి చెరువులు నింపి దండగ అన్న వ్యవసాయాన్ని పండగ చేసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు.ఇప్పుడు ఈ ప్రభుత్వం కేసీఆర్ చేసిన పనులు పథకాలు కానరాకుండా చేరిపేసే కార్యక్రమం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆటకెక్కాయ్,మహిళలకు మహాలక్ష్మి పథకం,పెంచాల్సిన పెంక్షన్లు,కళ్యాణలక్ష్మి తులం బంగార ం,ఆడపిల్లలకు స్కూటీలు కోసం ఎదురుచూపులు ఇవ్వన్నీ రోజులు గడుపుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేసి మాకు అప్పచెప్పారు అని అబద్దాలు చెపుతున్నారు.మసీద్ హిమాంలకు ,మౌజంలకు జీతాలు లేవు,పురోహితులుకు దూపదీపా నైవేద్యం లేదు.రైతులకు రుణమాఫి అంతా చేసేసాం అన్ని చేతులు దులుపులున్నారు,రైతు భరోసా టకి టకి మని పడుతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పి దాన్ని కూడా కొందరికే ఇచ్చి చేతులు ఎత్తేశారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర దారెడ్డి,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఖమర్,జేవీసీ తిరుమలరావు,సుగుణరావు,మెంతుల శ్రీశైలం, హరిప్రసాద్,కార్పొరేటర్లు,మాజీ సర్పంచ్లు,ఎంపిటీసీలు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, బహుజన ఉద్యమంలో ముందుంటా

### -మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను

### -వీర నారీ మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానం

ఖమ్మం (సూర్య బ్యూరో):



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావ్ పూలే, సావిత్రి భాయి పూలేల స్ఫూర్తితో దళిత, గిరిజన, బహుజన ఉద్యమంలో ఎప్పుడూ ముందుంటానని మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను అన్నారు. ప్రధానంగా ఈ వర్గాల మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, అణచి వేత, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా సాగించే పోరాటాల్లో తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. నూతనంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనును బుధవారం వీర నారీ మణుల ఆశయ సాధన సమితి, బీసీ మహిళా రిజర్వేషన్ వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి శ్రీను మాట్లాడుతూ కుల, లింగ వివక్షతో నేడు దళిత, గిరిజన,బహుజన మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వాటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం వుందన్నారు. మహిళల సమస్యలు, ఇబ్బదులను అధిగమించేందుకు ప్రభుత్వాలు వారికి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో మరింత ప్రాధాన్యమివ్వాలని కోరారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు పార్టీలు కూడా ప్రోత్సహించాలని శ్రీను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి, బీసీ మహిళా రిజర్వేషన్ వేదిక జిల్లా అధ్యక్షులు భూక్య ఉపేంద్ర బాయ్, ప్రధాన కార్యదర్శి భూక్య జ్యోతి, కార్యదర్శి స్పందన, సహాయ కార్యదర్శులు విజయ, లక్ష్మి, కార్యాలయ ఇంచార్జి త్రివేణి, అధికార ప్రతినిధి లక్ష్మి, గౌర సలహాదారుడు భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఆడపిల్లను పెరగనిద్దాం...

## దిడుగుపాడులో ఘనంగా 'మా ఇంటి మణి దీపం' కార్యక్రమం





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపాడు లో అధికారులు బుధవారం మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఇటీవల ఆడపిల్లకు జన్మించిన గద్దల అఖిల నరేంద్ర దంపతుల ఇంటికి వచ్చిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు , కమిషనర్ సంపత్, డా.వీరబాబు సిడిపిఓ బాల త్రిపుర సుందరి, సూపర్‌వైజర్లు ఆడపిల్ల పుట్టుక పేరుతో వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, కుటుంబ సభ్యులు, ఇంటిని అందంగా అలంకరించారు. ఆడపిల్లను పుట్టనిద్దాం.. ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు. అనంతరం గద్దల అఖిల, నరేంద్ర దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. పూలు పండ్లు ఇచ్చి చిన్నారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని దివ్య దంపతులకు అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కృష్ణవేణి ఏఎన్ఎం శోభారాణి కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ సాధించిన సంగీపు లక్ష్మి సాహితిని డ రాహుల్ని సన్మానిస్తున్న:

## -జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్






**వైరా సూర్యమేజర్ న్యూస్:-**

అభిరామ్ ఐఏఎస్ అకాడమి ఆధ్వర్యంలో సివిల్స్, గ్రూప్ 1,2 కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు కి నిర్వహించిన ఉచిత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఖమ్మం జిల్లా కలెక్టర్ "ముజామ్మిల్ ఖాన్" పాల్గునటం జరిగింది లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితేనే విజయం-ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లిలక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితేనే విజయం సాధ్యమని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. మ్మం లో భక్త రామదాసు కళాక్షేత్రంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ మరియు చైర్మన్ అభిరామ్ సార్ మాట్లాడుతూ సివిల్స్ కోచింగ్ అత్యంత ప్రమాణాలు తో ఢిల్లీ స్థాయి లో ఏ మాత్రం తగ్గకుండా హైదరాబాద్ నిర్వహించడం జరుగుతుంది. నేను ఖమ్మం జిల్లా వాడిగా, ఖమ్మం జిల్లా సివిల్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు కి మా అకాడమి లో నా సహాయ, సహకారాలు ఉంటాయి అని చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గ్రూప్ 1 సాధించిన సంగెపు లక్ష్మి సాహితి మరియు రాహుల్ ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అభిరామ్ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ విలాసాగరం అభిరామ్,డేర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ దరిపల్లి కిరణ్ కుమార్,ప్రియదర్శిని కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ కుమార్,శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్ మురళి కృష్ణ, కవిత మెమోరియల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ అజయ్ చైతన్య, కవిత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పవన్ కుమార్,ప్రభుత్వ మహిళ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అకాడమీ ఫాకల్టీ, వివిధ కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గున్నారు.

# శంషాబాద్‌లో రాక్‌వెల్ ఇంటర్నేషనల్ స్కూల్ కొత్త బ్రాంచ్.. అడ్మిషన్లు ప్రారంభం!

**హైదరాబాద్-సూర్యమేజర్ న్యూస్:-**



నాణ్యమైన విద్యలో ప్రసిద్ధి చెందిన రాక్‌వెల్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించింది. తాజాగా దీని కొత్త బ్రాంచ్ శంషాబాద్‌లో ప్రారంభమైంది. రాక్‌వెల్ స్కూల్ బ్రాంచుల్లో యేళ్లుగా ఎంతో నిబద్ధతతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని పొందుతోంది. ఇక్కడ చదివే పిల్లలు విద్యా నైపుణ్యాల పరంగా మాత్రమే కాకుండా, ఇతర సహ-పాఠ్య కార్యకలాపాలలో కూడా అభివృద్ధి చెందాలని స్కూల్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది. రాక్‌వెల్ ఇంటర్నేషనల్ స్కూల్.. నాయకత్వ లక్షణాలు, స్వీయ-క్రమశిక్షణ, రాజీలేని నైతిక ప్రమాణాలను కలిగిన భావి పౌరులను తీర్చదిద్దడమే లక్ష్యంగా పెట్టుకుంది. స్వతంత్ర అభ్యాసం, వాస్తవికత ఆధారిత విద్యతోపాటు విద్యార్థులు తమ అనుదిన జీవితములో అన్వయించుకొని పరిష్కరించుకొనే విధానములపై దృష్టి పెట్టింది. విద్యార్థులు ఆలోచించడానికి, పెద్దగా కలలు కనడానికి, ఉన్నతంగా ఎదగడానికి ప్రేరేపించడం దీని లక్ష్యం.రాక్‌వెల్ ప్రాజెక్టులు, ప్రయోగాలు, కేస్ స్టడీస్, ఫీల్డ్ ట్రిప్‌లు వంటి వివిధ బోధనా అభ్యాస వ్యూహాలను ఉపయోగిస్తుంది. రాక్‌వెల్ విద్యార్థులు సైద్ధాంతిక భావనలను ఆచరణాత్మక అనువర్తనాలకు అనుసంధానించేలా చేస్తుంది. తద్వారా అభ్యాసాన్ని ఆకర్షణీయంగా, ఇంటరాక్టివ్ పద్ధతిలో నిర్మిస్తుంది. రాక్‌వెల్ అభ్యాసం పుస్తకాలకు మించి ఉండటమేగాక, పాఠశాలలో చాలా పాఠ్యేతర కార్యకలాపాలను నిర్వహిస్తారు.

# గన్ని సంచుల కొరత ఉండొద్దు... నంబూరి

## -పేరువంచ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



**కల్లూరు ఏప్రిల్ 9( సూర్య న్యూస్):**

మండల పరిధి పేరువంచ గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొలుగోలు కేంద్రాన్ని బిజెపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని గన్ని సంచులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే గన్ని సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ధాన్యం దిగుబడి ఎక్కువగా ఉందని, ఆలస్యం చేయకుండా రైతులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు.మంగళవారం కురిచిన అకాల వర్షానికి ధాన్యం తడిసిందా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు చెప్పిన సమస్యలు విని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిషాన్ మోర్చా మండల అధ్యక్షుడు అనంగీ నరసింహారావు, ఎస్సీ మోర్చా నాయకులు కల్లెపల్లి భీమరాజు, కల్లూరు మండల కార్యదర్శి మండవ వెంకటరామిరెడ్డి,గుండపునేని అనిల్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపూడిలోమా ఇంటి మన దీపం



**వైరాసూర్యమేజర్ న్యూస్ :-**

వైరా మండల పరిధిలోని గొల్లపూడి గ్రామంలో బుధవారం అధికారులు మా ఇంటి మన దీపం పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని వరికూటి మమత, వేణుగోపాల్ దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. దంపతుల ఇంటికి వచ్చిన మండల స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, ఎంపీడీవో సరస్వతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ బీ జాన్ బి ఆడపిల్ల పుట్టుక పేరుతో వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు,కుటుంబ సభ్యులు వెంటనే అందంగా అలంకరించారు.ఆడపిల్లను పుట్టనిద్దాం...ఆడపిల్లను పెరగనిద్దాం...అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు.అనంతరం మమతా వేణుగోపాల్ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు.పూలు పండ్లు ఇచ్చి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ధికారులు మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.మహిళా శిశు సంక్షేమం కోసంప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతోపాటు భోజనాన్ని ఆరగించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బీజాన్ బి,శ్రీ లక్ష్మి,సరిత, హెల్త్ సూపర్వైజర్ కనకతార, కార్యదర్శి కోట సునీత, అంగన్వాడి టీచర్లు శ్రీదేవి పద్మ మనోజ గ్రామ దీపికలు పాల్గొన్నారు.